



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 27, పేజీలు - 08

గురువారం, మే 23, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## విభజన చట్టానికి పదేళ్లు

### విభజన సమస్యల పరిష్కారం ఎప్పుడు.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏపీ, తెలంగాణగా విడిపోయి వచ్చే నెల రెండో తేదీకి పదేళ్లు అవుతుంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందింది. ఏపీ విభజిత భాగంగా మారింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీని ఆహ్వానించి సత్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఏపీలో ఆపద్ధర్మ ప్రభుత్వం ఉంది కాబట్టి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే మామూలుగానే జూన్ 2ను ఏప ప్రభుత్వాలు రాష్ట్ర అవతరణ దినోత్సవంగా చేయడం లేదు. కాబట్టి ఏపీ వైపు నుంచి జూన్ 2వ తేదీకి ఎలాంటి ప్రాధాన్యత ఉండదు.

**వేడుకల సంగతి సరే మరి సమస్యల మాటేమిటి.?**

తెలుగు రాష్ట్రాల విభజన జరిగి జూన్ 2వతేదీకి పదేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ అనేక సమస్యలు పరిష్కారం కాలేదు. హైదరాబాద్‌తో సహా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. రాష్ట్ర విభజన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఆస్తుల విభజన, విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తుది పరిష్కారం కోసం వేచి చూస్తున్న సమస్యల్లో ఉద్యోగుల బదిలీ అంశం ఇప్పటికీ తేలలేదు. ఏపీకి కేటాయించిన 144మంది తెలంగాణ ఉద్యోగులు ఇంకా అక్కడే పనిచేస్తున్నారు. వారు తమను తెలంగాణకు పంపాలని కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ ఆధీనంలోని రోడ్డు రవాణా సంస్థ ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఒక కొలిక్కి రాలేదు. రాజధాని నగరమైన హైదరాబాద్‌లో ఉన్న ఆర్టీసీ ఆస్తుల్లో వాటా కావాలని ఏపీ కోరిందని, దానికి టీఎస్ఆర్టీసీ నిరాకరించింది. హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ ఆస్తులు తెలంగాణకు చెందినవేనని. తెలంగాణ గడ్డపై ఉన్న ఆస్తుల్లో ఏపీకి వాటా ఎలా ఇస్తారని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది.

**కార్పొరేషన్లు, 10వ షెడ్యూల్ సంస్థలపై తేలని వివాదం**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం హైదరాబాద్ రాజధాని నగరం పూర్తిగా తెలంగాణకు చెందుతుంది. కానీ పదేళ్ల పాటు ఉమ్మడిగా ఉంటుంది. పదేళ్ల తర్వాత పూర్తిగా తెలంగాణ రాజధాని. అధికారిక వర్గాల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో జాబితా చేసిన వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన, అనేక అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇంకా పూర్తి కాలేదు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు తొమ్మిదో షెడ్యూల్‌లో జాబితా చేశారు. చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఏపీ ఫారెస్ట్ అకాడమీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ,ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి 107 శిక్షణా సంస్థలు ఉన్నాయి. రిటైర్డ్ బ్యూరోక్రాట్ షీలా భిడే నేతృత్వంలోని నిపుణుల కమిటీ షెడ్యూల్ 9,10 షెడ్యూల్ సంస్థల విభజనపై సిఫార్సులు చేసినప్పటికీ, ఈ అంశం అపరిష్కృతంగానే ఉంది. విభజన తర్వాత విద్యుత్ సరఫరాకు సంబంధించి బకాయిల చెల్లింపు విషయంలో కూడా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు ముందుకు సాగలేదు.

**ఉమ్మడి రాజధాని గడువు ముగింపు**

**- భవనాలను స్వాధీనం చేసుకోనున్న తెలంగాణ సర్కార్**

2014వ సంవత్సరం జూన్ 2వతేదీ నుంచి 10 సంవత్సరాల కాలానికి హైదరాబాద్ రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా చేశారు. ఏపీ

6లో

## మోదీ, రాహుల్ స్పీచ్‌లపై ఈసీ సీరియస్

### - హుందాతనం పాటించాలంటూ అక్షింతలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పరస్పర విమర్శలతో హోరెత్తిస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ నేతలు మతపరమైన ప్రసంగాలతో రెచ్చిపోతుంటే, కాంగ్రెస్ రాజ్యాంగం పేరుతో విమర్శలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని ఈసీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈసీ బుధవారం స్పందించింది. బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరికీ చురకలు అంటిస్తూ కీలక ఆదేశాలు ఇచ్చింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ చీఫ్

6లో






## అది మా వైఫల్యమే

### - కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో గెలుపు కోసం మూడు ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో మూడు పార్టీలకు తాము గెలిచే సీట్ల పైన క్లారిటీ వచ్చింది.

మెజార్టీ సీట్లు సాధిస్తామని పైకి మాత్రం ధీమాగా చెబుతున్నాయి. ఇదే సమయంలో ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం సాగుతోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. తమ వైఫల్యం గురించి వివరించారు.

6లో

## తిరుమల శ్రీవారి సేవలో సీఎం రేవంత్ రెడ్డి

- మనవడి పుట్టువెంట్రుకల మెక్కు చెల్లించిన సీఎం
- తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష
- కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ సీఎంని కలుస్తా



తిరుమల (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. మంగళవారం తిరుమల చేరుకున్న ఆయన అక్కడే బస చేసి బుధవారం ఉదయం స్వామివారి సేవలో పాల్గొన్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్స్ వద్ద రేవంత్ రెడ్డికి టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి రేవంత్ స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో రేవంత్ కుటుంబానికి పండితులు వేద

6లో

## ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలకు బ్రేక్

### - పెండింగ్‌లోనే భారీ బిల్లులు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆరోగ్య శ్రీ సేవలు బంద్ చేయాలని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశా) నిర్ణయించింది. ఆరోగ్యశ్రీ పథకం కింద ఆస్పత్రులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం ఇంకా చెల్లించకపోవడంతో ఆశా ఈ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.1500 కోట్లు ప్రభుత్వం బకాయి ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ బకాయిల చెల్లింపులపై ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు మంగళవారం

6లో

## ఎట్టకేలకు పిన్నెల్లి అరెస్ట్.?

### ఏపీ పోలీసుల సంచలనం

- పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం కేసులో నోటీసులు
- విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నారని నోటీసులు
- అన్ని విమానాశ్రయాలను అప్రమత్తం చేసిన ఏపీ పోలీసులు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎట్టకేలకు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఏపీ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సందర్భంగా మాచర్ల నియోజకవర్గం లో విధ్వంసం చెలరేగిన సంగతి తెలిసిందే. పోలింగ్ నాడు, పోలింగ్ తర్వాత హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. అప్పటినుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు అజ్ఞాతంలో ఉన్నారు. అయితే తాజాగా అల్లర్లపై సిట్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో దర్యాప్తు కొనసాగింది. మాచర్ల నియోజకవర్గంలోని 200 పోలింగ్ కేంద్రాల్లో సిసి ఫుటేజీలను పరిశీలించారు. అందులో భాగంగా ఓ పోలింగ్ కేంద్రంలో దూరిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటన బయటపడింది. దీనిపై సిట్ అధికారులు సీరియస్ అయ్యారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై అదనంగా కొన్ని సెక్షన్లను నమోదు చేయించారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ కు నివేదించడంతో ఈసీ సీరియస్ అయ్యింది. తక్షణం పిన్నెల్లిని అరెస్టు చేయాలని

6లో

## భోజనప్రియులారా.. జర భద్రం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం ప్రజల జీవనశైలి మారింది. జీవితం బిజిబిజి గజిబిజి అయిపోయింది. ఉదయం లేస్తే చాలు ఉరుకుల పరుగులమయం అయింది. కనీసం ఇంట్లో వండుకుని తినేంత టైం కూడా ఉండడం లేదు. దీంతో ఎక్కువగా బయట ఫుడ్ తినడానికే జనాలు ఆసక్తి చూపుతున్నారు. దీన్ని అదునుగా చేసుకుని ఫుడ్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. పాడైన ఫుడ్ కు రంగులద్ది కస్టమర్లకు ఒడ్డిస్తున్నారు. దీంతో ఈ ఫుడ్ తిన్న వాళ్లు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇది ప్రతి చోట జరుగుతూనే ఉంది. మన రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఫుడ్ కల్తీ విచ్చలవిడిగా జరుగుతోంది. చిన్న చిన్న హొటళ్లు, రోడ్డు పక్కన విక్రయించే తినుబండారాలు, పానీయాల్లోనే కాకుండా నగరంలోని కొన్ని పేరుమోసిన రెస్టారెంట్లలో కూడా ఫుడ్ కల్తీ జరుగుతోంది. జంటనగరాల్లో నాసిరకం ఆహార పదార్థాలపై జీహెచ్ ఎంసీ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా

6లో

## స్వయం సహాయక సంఘాలకు స్కూళ్ల నిర్వహణా బాధ్యతలు

### - తెలంగాణ సర్కార్ వినూత్న నిర్ణయం

6లో



## కాంగ్రెస్ సర్కారు మరో మోసం

### - బాధాకరం అంటూ కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బోనస్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు మందకొండిగా సాగుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా

6లో



## జూన్ 2న కేసీఆర్‌కు సర్కార్ సన్మానం

### - అంగీకరిస్తారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎం కేసీఆర్ ను ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సన్మానిస్తే ఎలా ఉంటుంది ?. ఊహించుకోవడానికి బాగానే ఉంటుంది కానీ అది సాధ్యమా అంటే కేసీఆర్ అంగీకరిస్తే సాధ్యమయ్యే అవకాశాలు ఉంటాయి. తెలంగాణ సాధనలో అత్యంత కీలక వ్యక్తిగా కేసీఆర్ ను గుర్తించి సన్మానించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్దంగా ఉంది. రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం రావడంతో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణంచింది. వేలాదిమంది ఉద్యమించినా, ప్రధాన ఉద్యమకారుడిగా, తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాబట్టి సోనియాతోపాటు కేసీఆర్ ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం పంపాలని నిర్ణియంచుకున్నట్లుగా తెలుస్తోంది.

**జూన్ 2న భారీ వేడుకలు నిర్వహిస్తున్న ప్రభుత్వం**

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రేవంత్ సర్కారుకు ప్రభుత్వపరంగా తొలి వేడుక నిర్వహించనున్నారు. ధూమ్ ధామ్ గా వేడుకలు

6లో



## కేంద్ర హోంశాఖకు బాంబు బెదిరింపు



### - ఢిల్లీలో హై అలర్ట్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ గత కొన్ని రోజులుగా వివిధ ప్రాంతాల్లో బాంబు బెదిరింపులు రావడం తీవ్ర సంచలనంగా మారింది. పాఠశాలలు, ఆస్పత్రులు, ఎయిర్‌పోర్టులు సహా కీలక ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్లు పోలీసులకు ఈ-మెయిల్స్, ఫోన్ కాల్స్ రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా ఏకంగా కేంద్ర హోంశాఖకే బాంబు హెచ్చరికలు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ బాంబు హెచ్చరికల నేపథ్యంలో భద్రతా బలగాలు, అధికారులు అలర్ట్ అయ్యారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో ఉన్న కేంద్ర హోం శాఖ కార్యాలయానికి బుధవారం మధ్యాహ్నం

6లో

# ధర్పల్లి సొసైటీలలో

## జీలుగు విత్తనాల పంపిణీ చేసిన ఏవో వెంకటేష్

**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల సొసైటీ ద్వారా జీలుగు విత్తనాలు సబ్సిడీ పై పంపిణీ ప్రారంభించారు. 30 కిలోల సంచి ధర 2790/- వుండగా 60% సబ్సిడీ పోను రైతులు 1116/- రూపాయల చెలించి తీసుకోవాలని ఏవో వెంకటేష్. సొసైటీ సీఈఓ సంతోష్ రెడ్డి అన్నారు. 30 కిలోల జీలుగా సంచి రైతులు ఏకరాని కి ఎకరం నర కు వాడుకోవచని సూచించారు. పచ్చి రొట్ట ఎరువువల్ల రసాయన ఎరువుల వాడకం 15-20 శాతం తక్కువ వాడవచ్చని సూచించారు.పొలంలో విత్తనాలు చల్లిన 25 నుండి 30 రోజులలో మొక్క పెరిగి పుత దశకి రాగానే ఆ సమయంలో రోటవేటర్ తో పొలంలో కలియ దున్నాలని తెలిపారు. జీలుగు పూర్తిగా కుళ్ళడానికి 100 కిలో ల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఏకరకు చల్లుకోవాలని జీలుగు వల్ల 2% నత్రజని మొక్కలకి అదనంగా లభిస్తుందని తెలిపారు. ఒక్క సంచిజీలుగా లారీ ఎరువుతో సమానం అప్పుడు తాతల టైంలో ఏలాంటి యూరియా 20 20 లేకుండే కాబట్టి అప్పుడు ఇలాంటి ఆకులని తీసి తొక్కి






పంట పండించేవారు అని ఏవో వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి చార్జి తీసుకొని పాత పరిచయం ఉన్నట్టుగానే రైతులతో కలగలుపు గోలుగా ఉన్నారు ప్రభుత్వ పథకాలు వ్యవసాయదారులకు ఎన్ని వస్తే అన్ని అందరూ వాడుకోండి మన రైతులు అభివృద్ధి చెందుతూ దేశం కూడా అభివృద్ధి చెందినట్టు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేష్ సొసైటీ సీఈఓ సంతోష్ రెడ్డి, రంజిత్ రెడ్డి, గంగ బాబు తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ పట్టణంలో దొంగల హల్చల్



**రాయికల్ ( ప్రశ్న న్యూస్ )** రాయికల్ పట్టణానికి చెందిన బుడికే విజయ ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విజయ రెండు రోజుల కిందట దైవదర్శనం నిన్న రాత్రి ఇంటికి చేరుకోగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది లోపలికి వెళ్లి చూడగా బీరువాలో సుమారు 40 తులాల బంగారం. రూ లక్ష నగదు అపహరించినట్లు పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలకు

## మరింత భాధ్యతా యుతంగా పనిచేయాలి

### జిల్లావైద్యారోగ్యశాఖాధికారి

### డాక్టర్ వెంకటేశ్వర్ రావు

**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** మరికొద్ది రోజుల్లో వర్షాకాలం రానున్న నేపద్యంలో వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుభాటులో ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆదేశించారు, బుధవారం నాడు శివరాపల్లిలోని జిల్లావైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన క్షయవ్యాధి నిర్మూలన సమీక్ష సమావేశంలో పాల్గోన్న ఆయన మాట్లాడుతు క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స వంటి అన్ని అంశాలపై ప్రణాళికాబద్దంగా పనిచేస్తు రోగులకు అందుభాటులో ఉండి క్షయ అంతానికి అడుగులు వేయాలని సూచించారు. జిల్లాలో క్షయ నిర్మూలనుకు చేపట్టి అమలుచేస్తున్న కార్యక్రమాలపై సంతృప్తిని వ్యక్తంచేసారు. అలాగే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, నోటిఫికేషన్స్, చికిత్సలపై ఆరా తీసారు. అనంతరం జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతు క్షయ వ్యాధి నిర్మూలన కోసం సిబ్బంది మరింత



శ్రమించాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లా వ్యాప్తంగా క్షయ అనుమానితులను గుర్తించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి వెంటనే చికిత్సలు ప్రారంభించి వ్యాధి వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. అలాగే చికిత్సలో ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని మందులు వాడుచున్న సమయంలో వారిలో వస్తున్న మార్పులపై అధ్యయనం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో వ్యాధి నిర్ధారణ పరీక్షల కొత్త టార్గెట్ లపై సిబ్బందిని కార్యోణ్ముకులను చేస్తు కొత్తగా నిర్ణయించిన టార్గెట్ ల ప్రకారం లక్ష జనాభాకు 2వేల మందికి పరీక్షలు చేయాలని సూచించారు.



దీని ప్రకారం రంగారెడ్డి జిల్లా జనాభా 30 లక్షల 60 వేలకు గాను సంవత్సరానికి 61,500 వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని సూచించారు. అలాగే క్షయ నిర్మూలనలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలకు అనగుణంగా 60 సంవత్సరాల పై బడిన వృద్దులకు, సుగర్ వ్యాధిగ్రస్తులకు, గతంలో క్షయ భారీన పడి స్వస్థత పోందిన వారికి అడల్ట్స్ బీసీజీ వ్యాక్సిన్ పంపిణి చేయాల్సి ఉందని దీనిపై సిబ్బంది మరింత ఉత్సాహంగా పనిచేసి ప్రజలలో అవగాహణ కల్పించి క్షయ అంతానికి కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని యూనిట్ల సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్ వైజర్లు,ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గోన్నారు.

# ఏఓ మరణాన్ని తట్టుకోలేని సహ ఉద్యోగులు

## ధర్పల్లి ఏవో ప్రవీణ్ కుమార్ మరణం తీరని లోటు అని సర్వసభ్య సమావేశం సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్నా సహ ఉద్యోగులు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం నిర్వహించిన ధర్పల్లి ఎంపీపీ నల్ల హారిక హనుమంతు రెడ్డి ఈ సమావేశంలో ధర్పల్లి ఏవో ప్రవీణ్ కుమార్ మరణం తీరని లోటు అని రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మ శాంతించాలని అన్నారు. మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి తన సొంత ధర్మాన్ని పాటిస్తూ స్నేహభావం కల్పించుకుంటారు కానీ అన్నిట్లో తానై ఉన్న ప్రవీణ్ కుమార్ కు మండల ఎంపీపీ నల్లసారిక హనుమంతు ప్రగాఢ సంతాపం తెలియజేసరు ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటున్నామన్నారు. సమావేశంలో ఎంపిపి వరికి పూర్తిగా మద్దతు ధర ఇస్తూ బోనస్ కూడా ఇవ్వాలని అప్పుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రైతుకు అండగా ఉంటానన్నారు. కాబట్టి కచ్చితంగా వరిపై రైతుకు 500 రూపాల బోనస్ ప్రకటించాలని ఆశిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎండిఓ బాలకృష్ణ, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి ఎంపీటీసీలు పెండ గంగాధర్ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రత్యేక పూజలు

- పట్టబద్రులందరు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను అఖండ మెజారిటీతో గెలిపించండి
- అచ్చునూరి కిషన్
- తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంచార్జీ

**ములుగు (ప్రశ్న న్యూస్ )** ఈరోజు తాడ్వాయి మండలం మేడారం లోని సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శనం చేసుకొని స్థానిక పట్టభద్రులందరిని కిషన్ ఆధ్వర్యంలో కలిసి ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించగలరని



తెలియజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో అవిశ్రాంతంగా కృషి చేసిన తీన్మార్ మల్లన్న కు పట్టం కట్టాలని పెద్దల సభకు ఎంపిక చేయాలని పట్టభద్రులందరిని వేడుకుంటున్నాను అలాగే ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు లో భాగంగా తీన్మార్ మల్లన్న పోరాటం అనేది వర్ణనాతీతం కావున మేధావులారా పట్టబద్రులారా మీరందరూ ఒకసారి ఆలోచించి మీ తరుపున



నిలబడి కలబడే ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకే మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారలమ్మ పూజారి కాక కిరణ్ తీన్మార్ మల్లన్న టీమ్ తాడ్వాయి మండల సభ్యులు రాసల సురేష్, సురేందర్ సింగ్, జాలిగపు జంపన్న, కాక రంజిత్, పోలబోయిన సురేష్ మహేష్ గజ్జెల రాజశేఖర్, చెర్ప రవీందర్ చెర్ప నేతాజీ కడారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించండి

### -కృష్ణమూర్తి




**తార్నాక (ప్రశ్న న్యూస్)** తార్నాక చౌరస్తాలో 22 తారీకు ఉదయం 11 గంటలకు ఏఐటియుసి ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వందరోజులైనా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది 12,500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడం పరిష్కరించలేదని వాళ్లు తెలియజేయడం జరిగింది వెంటనే ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యుడు బెజ్జాల కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో నాయకులు బయలుదేరు సురేషు శ్రీనివాసు అలీమ్ భాయ్ షరీఫ్ బాయ్ తదితర ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఓటర్లను చైతన్య పరచటంలో

## బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల కృషి స్ఫూర్తి దాయకం

### - శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల ముగిసిన తదనంతరం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాజకీయ పరంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నా నిజమైన నిఖార్సయిన గులాబీ శ్రేణులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజా క్షేత్రంలో నిలబడి అవిరళ, నిర్విరామంగా కృషి చేశారన్నారు.పదేండ్ల కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఓటర్లను చైతన్య పరచటంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల కృషి స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబయ్య, సంజీవ రెడ్డి, శివాజీ, ప్రకాష్ రెడ్డి, దుర్గారావు, పూర్ణ, హరిబాబు, సుబ్బారావు, రాంమోహన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, దేవా, వెంకటేశ్వరరావు, వసంత్, అశోక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లాలో విషాదం



**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయి గూడెంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. కార్ డోర్స్ ఆటోమేటిక్‌గా లాక్ కావడంతో ఊపిరాడక మూడేళ్ల చిన్నారి మృతిచెందింది. మడకం సాయి, లిఖిత దంపతుల కుమార్తె కల్నిష ఇంటి ఆవరణలో ఆడుకుంటూ కారులోకి ఎక్కింది. కాసేపటికి కారు డోర్స్ ఆటోమెటిక్‌గా లాక్ కావడంతో అందులోనే చిన్నారి కల్నిష ఉండి పోయింది.

చిన్నారి కనిపించడం లేదని వెతుకుతున్న తల్లిదండ్రులు కారులో పడి ఉన్న చిన్నారి ని చూసి అద్దాలు పగల గొట్టారు. చిన్నారిని బయటకు తీసుకురాగా అప్పటికే చనిపోయింది.చిన్నారి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిధులుగా పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఎల్లంమ్మబండ లోని గోదాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.
వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు,అభిమానుల సమక్షంలో వెంకటేష్ గౌడ్ కు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శ్రేయోభిలాషులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్.
- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- జిల్లా రైతాంగానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హామీ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ పట్టణం లోని దాయార లో ఏర్పాటు చేసిన సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుదవారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దాయర కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. ఇప్పటి వరకు 317 రైతుల నుండి 13127 కింటల ధాన్యం కొనుగోలు చేసారని మరియు ట్యాబు ఎంట్రీ కూడా పూర్తి చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతము వరిధాన్యం కొనుగోళ్ళు ముమ్మరముగా జరుగుచున్నవని గత యాసంగి సీజన్లో ఈరోజు నాటికి 1,14,000 టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయటం జరిగింది మరియు 410 కొనుగోలు కేంద్రాలలో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు. కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,22,082.120 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 51309 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ.355.45 కోట్లు చెల్లించడం జరిగింది. 108 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అదే విధముగా జిల్లాలోని 34 బైలేడ్ మిల్లులు మరియు 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగింది. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు మన జిల్లా నుండి సిద్ధిపేట జిల్లాకు 10,000 మెట్రక్ టన్నులు మరియు మహబూబ్ నగర్ జిల్లాకు 40,000 మెట్రక్ టన్నులు ధాన్యం పంపించడం జరుగుతుంది. ఇప్పటి వరకు జిల్లాలో సుమారుగా 600 కు పైగా లారీలు అందుబాటులో వున్నవి. ఇవి కాకుండా ఇతర జిల్లాల కోసం 150 లారీల వరకు తెప్పించడం జరుగుతుంది. తద్వారా ధాన్య సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుంది.జిల్లాలోని రైతులందరికి కూడా తెలియచేయునది పండించిన ప్రతిధాన్యంగింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది, అకాల వర్షాలకు రైతులు కంగారూపడకండి, ప్రతి రైతు పండిచిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు పూర్తి చేసే వరకు ప్రతి సెంటర్యూడా పని చేస్తుందని జిల్లారైతాంగానికి హామీ ఇచ్చారు.కలెక్టర్ వెంట పౌర సంబంధాల అధికారి బ్రహ్మారావు, మెదక్ తాహాసిల్దార్ శ్రీనివాస్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి ఉత్సవాలను సంబంధిత షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించడం హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910వ సంవత్సరంలో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారన్నారు.భాగ్య రెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్యసంఘాన్ని ఏర్పాటు చేశాడని అప్పటి నుండి జగన్మిత్ర మండలి యొక్క కార్యకలాపాలు మన్యసంఘం ద్వారా కొనసాగించడం.మన్యసంఘం అంటరాని కులాల ప్రజల్లో సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా చైతన్యం తీసుకురావటానికి ప్రయత్నించిందని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమశాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హింసాత్మక ఘటనలతో మాక్ డ్రిల్

**ఒంగోలు :** ఏపీలో ఎన్నికల తర్వాత చాలా నియోజకవర్గాల్లో జరిగిన హింసాత్మక ఘటనలు, ఉద్రిక్తతలు జరిగిన సంగతి తెలిసిందే. ఇరు వర్గాలు పరస్పరం ఘర్షణ పడడం, మారణాయుధాలు ఉపయోగించి దాడులు చేసుకుంటున్న ఘటనలు సంచలనంగా మారాయి. ఆ పరిస్థితులు యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. అయితే, ఇలాంటి పరిస్థితులు జూన్ 4న జరగబోయే ఎన్నికల ఫలితాల లెక్కింపు రోజున కూడా జరుగుతాయని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. అందుకే ఒంగోలు పోలీసులు మాక్ డ్రిల్ చేపట్టారు.హింసాత్మక ఘటనలను సమర్థంగా ఎదుర్కోవడం లక్ష్యంగా ఒంగోలు పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. అనుకోని అల్లర్లు జరిగిన సమయంలో పోలీసులు అతి తక్కువ సమయంలో వారిని ఎలా చెదరగొట్టాలో, పరిస్థితిని ఎలా అదుపులోకి తీసుకురావాలనే అంశంపై ఈ డ్రిల్ నిర్వహించారు.

నిజంగా అల్లర్లు జరిగినప్పుడు ఏర్పడే వాతావరణాన్ని క్రియేట్ చేసి దాన్ని ఎలా అదుపు చేయాలో పోలీసులు చేసి చూపించారు. ఇలాంటి డ్రిల్స్ లో పోలీసులు స్పందించిన తీరు ద్వారా నిజంగా అలాంటి గొడవలు జరిగినప్పుడు సులభంగా పరిస్థితిని నియంత్రించే అవకాశం ఉంటుంది. అల్లరి మూకలు గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. తొలిసారిగా ఈ అల్లర్ల నియంత్రణపై మాక్ డ్రిల్ నిర్వహించామని చెప్పారు. గొడవలు జరిగిన సమయంలో ముందు నార్మల్‌గా వార్నింగ్ ఇస్తామని.. ఆ తర్వాత లాఠీ చార్జీ చేస్తామని ఒంగోలు పోలీసులు చెప్పారు. అప్పటికీ అల్లరి మూకలు వినకపోతే టియర్ గ్యాస్, వాటర్ క్యానాన్స్, రబ్బర్ బుల్లెట్స్ ప్రయోగిస్తామని చెప్పారు. అయినా పరిస్థితులను అదుపు చేయలేని పక్షంలో మేజిస్ట్రేట్ అనుమతితో తుపాకీలతో ఫైరింగ్ చేస్తామని వెల్లడించారు.జూన్ 4న జరగబోయే ఎన్నికల ఫలితాల రోజు ఏపీలోని సమస్యాత్మక నియోజకవర్గాల్లో విధ్వంసం జరిగే అంచనాలు ఉన్నాయి. పది రోజుల క్రితం ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా చాలా జిల్లాల్లో హింసాత్మక ఘటనలు జరిగాయి. ఈ ఉద్రిక్తతపై పోలీసులు 1370 మందిపై కేసులు నమోదు చేశారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్నబీజేపీ నేతలు

- టిపీసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్




**హైదరాబాద్** ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న సమయంలో బీజేపీ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని టిపీసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. గాంధీ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీకి పూరీ జగన్నాథ్ భక్తుడు అని మాట్లాడటం తెలంగాణ కాంగ్రెస్ ఖండిస్తుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలతో పూరీ జగన్నాథ్ భక్తులు ఆగ్రహంతో ఉన్నారు. అనంతరం ఆయన క్షమాపణలు చెప్పి మూడు రోజులు ఉపవాస దీక్ష చేస్తాం అని చెప్పడం తప్పుదోవ పట్టించేందుకే.. పూరీ జగన్నాథ్ భక్తుల ఆగ్రహానికి బీజేపీ గురికాక తప్పదని అభిప్రాయపడ్డారు. భవిష్యత్ లో కృష్ణుడిలా, రాముడి లా మోడీ భగవత్ స్వరూపం అని చెప్పిన ఆశ్చర్యం పడాల్సిన అవసరం లేదని ఆయన ఎద్దేవా చేశారు. మూడవ సారి బీజేపీ అధికారంలోకి వస్తే.. దేశ వ్యాప్తంగా మోడీ పేరిట ఆలయాలను నిర్మించి.. దర్శనాలకు వెళ్లాలని చెప్పే ప్రయత్నాలు కూడా చేస్తారు. మహాత్మా గాంధీ ని చంపిన గాడ్సే దేశభక్తుడు అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదు విడుదల ఎన్నికల పోలింగ్ లో బీజేపీ కి అనుకూలంగా ఫలితాలు వచ్చే అవకాశం లేకపోవడంతో ఏది పడితే అది మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల పోలింగ్ లో కూడా మోడీ కి కనువిప్పు కలిగేలా ఉంటాయన్నారు.

# ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నాయి

- ప్రతిపక్షాలు సలహాలు సూచనలు ఇవ్వండి స్వీకరిస్తాం
- విరుచుకుపడ్డ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి




**హైదరాబాద్ :** రెండు రోజులుగా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు సన్నాలు, దొడ్డు ఓట్లు ఎంత రైతులు పండిస్తారో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. సన్నలు ఈ ఏడాది 14 లక్షల ఎకరాలు, 32 లక్షల దొడ్డు ఒడ్లు పండిస్తున్నారు. రైతులను ఆదుకునే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేసారు. సన్నలకు, దొడ్డు వడ్లకు కేంద్రం ఓకే ధర ఇస్తుంది. సన్నలకు ఎక్కువ డిమాండ్ ఉంది కాబట్టి మిల్లర్లు అదనపు ధర తో కొనుగోలు చేస్తున్నారు. కేసీఆర్ కూడా జనగామ ఎన్నికల ప్రచారంలో సన్నలకు 150 బోనస్ ఇస్తాం అని అన్నారు. బాయిల్డ్ రైస్ మాత్రమే కేంద్రం తీసుకుంటున్నది.. దొడ్డు వడ్లు మాత్రమే బయిల్డ్ రైస్ వస్తుంది. 24 లక్షల మెట్రిక్ టన్నులు ఏడాదికి రేషన్ బియ్యం ప్రజలకు అందిస్తున్నాం. ఆ రేషన్ బియ్యం మిల్లర్ల వద్ద రీసైక్లింగ్ అవుతుంది. ఖఆా ద్వారా సన్నలు ఇవ్వాలి అంటే ఇక్కడ సన్నల పంట అవసరం. గత ప్రభుత్వంలో మిలర్లతో కుమ్మక్కై వేల కోట్లు దోచుకోలేదా..? అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షాలు సలహాలు సూచనలు ఇవ్వండి స్వీకరిస్తాం. కేసీఆర్ మొదట సన్నకు వేయమన్నారు.. తర్వాత వరి వేస్తే ఉరే అన్నారు.. కేంద్రం మెలిక పెట్టింది అని తప్పించుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయన తప్పులు చేశారు, కాబట్టి మిగిలిన వారు అలానే చేశారు అనుకుంటున్నాడన్నారు.రాష్ట్రంలో సన్నాలు పండించే అవకాశాలు ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి సన్నలు దిగుమతి చేసుకుంటున్నాం. దొడ్డు వడ్లు పండించే రైతులను ఆదుకునే భాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం తప్పక ఆదుకునే ఆలోచన చేస్తుంది. రైతులను ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇవ్వాళ రైతులకు మూడు రోజులలోనే ప్రభుత్వం సేకరించిన ధాన్యం డబ్బులు వస్తున్నాయి. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుంది. గతంలో ఐదు నుంచి పది కిలోల తరుగు తీశారు. రైతులకి కాంగ్రెస్ పాలనలో లబ్ధి జరుగుతుంది. తడిసిన ధాన్యం కూడా తరుగు లేకుండా కొనుగోలు చేస్తున్నామన్నారు.

# యూనిట్ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం




**దుంబ్రిగుడ** సామాజిక సేవ దృక్పథంతో అరకులోని యూనిట్ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర చెప్పారు.యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద అంజోడ, బొందుగూడ గ్రామ బురిడీ జోసప్, కిలో జగన్రమ్, కీల్లో బసంతి కి తల్లి పాలు అందక తల్లి,దండ్రులు పాలు డబ్బాలు కొనలేని ఆర్థిక పరిస్థితులో ఇబ్బంది పడుతున్న వారికి బుధవారం అరకులోని చారిటీ ట్రస్ట్ కార్యాలయంలో ఉచితంగా పాల డబ్బాలను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసీ చిన్నారీలకు దద్దత తీసుకొని ఏడాది పాటు ఉచితంగా పాలడబ్బాలు అందిస్తున్నారని చెప్పారు. తల్లి పాలు అందని అనేక మంది చిన్నారులకు ఉచితంగా పాలడబ్బలు అందిస్తున్నారని, అనేక సేవ కార్యక్రమాలను చేస్తూ ఆదివాసీ చిన్నారిలకు మరింత సేవలు అందించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నీలి జోష్ఫిన్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గ్రామ ఆశ, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం చేసి పారిపోయిన ర్యాపిడో డ్రైవర్

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో తుకారాం గేట్ పీఎస్ పరిధిలో నివాసం ఉండే బాలిక (16) నిరంతరం టెలి ఫోన్ లో మాట్లడుతుందడంతో ఇంట్లో వారు మందలించడంతో ఆదివారం ఇంట్లో నుండి పారిపోయింది. అదే సమయంలో పరిచయమైన ర్యాపిడో డ్రైవర్ సందీప్ రెడ్డి(28) బాలికకు మాయమాటలు చెప్పి తన బైక్ పైన తిప్పుకొని కచిగూడలోని ఒక లడ్జిలో రూమ్ తీసుకొని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తరువాత అక్కడి నుండి పారిపోయాడు. ఇంటికి చేరుకున్న బాలికను నిలదీయగా జరిగిన విషయం తల్లిదండ్రులకు చెప్పింది. వారు పోలీసులను ఆశ్రయించగా సీసీ ఫ్యూటేజిని పరిశీలించి నిందితుడు హబ్సిగూడ కు చెందిన ర్యాపిడొ డ్రైవర్ సందీప్ రెడ్డి గా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# 10వ తరగతి/ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**నంద్యాల :** 10వ తరగతి/ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుండి వచ్చే నెల 3వ తేదీ వరకు, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు ప్లైయింగ్ స్క్వాడ్లకు డీటీలను కేటాయించాలని డిఆర్ఓ ను ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. 10వ తరగతికి సంబంధించి 27 పరీక్షా కేంద్రాలలో 7,748 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు కలెక్టర్ వెల్లడిస్తూ.... పదవ తరగతి పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-45 గంటల వరకు జరుగుతున్నందున సంబంధిత ప్రదేశాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సంబంధించి 8,813 మంది జనరల్ విద్యార్థులు, 537 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 9,350 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. రెండవ సంవత్సరం సంబంధించి 3,933 మంది జనరల్ విద్యార్థులు, 465 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 4,398 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. మొదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 13,748 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.

ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి 05:30 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ మిషన్లను మూసి వేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డివిఈవో సునీత, డీఈవో సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, ఏపీఎస్ఆర్టీసీ, ఏపీఎస్పీడీసీఎల్, కార్మిక శాఖ, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టండి

**నంద్యాల :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్, కలెక్టర్ అధ్యక్షతన ఇసుక అక్రమ త్రవ్వకాలపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు గట్టి నిఘా ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, త్రవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని సబ్ డివిజనల్ పోలీస్ అధికారులను ఆదేశించారు.

దిగువ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి అక్రమ ఇసుక రవాణా పై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తాసిల్దారులు రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులచే ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇసుక అక్రమ త్రవ్వకాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ మేరకు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పర్మిట్ లేని ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను సీజ్ చేసేందుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఉప రవాణా అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళల్లో నంద్యాల పట్టణ సమీపంలోని కుందూ నదిలో కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు అక్కడి పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కెసిసి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గనులు మరియు భూగర్భ శాస్త్ర అధికారి రామచంద్ర, ఉప రవాణా అధికారి శివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు రఘురాం, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- మానేరూ నది ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేవు..
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి :** జిల్లాలో అక్రమంగా ఇసుక, ఇతర గనుల మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు గట్టి నిఘా పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ఇతర గనుల నుండి అక్రమంగా తరలించడం చట్ట ప్రకారం నేరమని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ నివారణకు కృషి చేయాలని అన్నారు.మానేరు నది వద్ద ఇసుక మైనింగ్ కు జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి అనుమతి లేదని, మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మానేరు నది పరివాహకం వద్ద ఇసుక మైనింగ్ పట్ల ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని అప్పటి వరకు అక్కడి నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణా పట్ల ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెపారు.

# దిగ్విజయంగా స్వామి వారి జయంతి రోజునే స్వాతి హోమం

- అంగరంగ వైభోగం శ్రీ స్వామివారి స్వాతి హోమం
- వేదమంత్రాలతో పులకించిన సింహగిరి
- పరవశించిన భక్తజనం

ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో స్వామివారి స్వాతి హోమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మేరక స్వామివారి స్వాతి హోమమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి ని దర్శించుకున్నారు. ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా పూజాది కార్యక్రమాలు అధిక సంఖ్యలో భక్తులు పూర్ణాహుతి లో పాల్గొన్నారు భక్తులకు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులంతా స్వర్ణ కవచ అలంకరణ లో ఉన్న సింహాద్రినాథుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. యజ్ఞం మహా పూర్ణాహుతిలో ఆలయ అనువంశిక ధర్మకర్త చైర్మన్ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు పాల్గొని పూజలు జరిపారు. ఆలయ ఈవో ఎస్ .శ్రీనివాస్ మూర్తి మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ యజ్ఞం ఎంతో ప్రతిష్టాత్మకంగా కనులు విందుగా జరిగేటట్లు భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు. ఆలయ ఉద్యోగులు అర్చక పరివారం, వేద పండితులు అధ్యాపకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని స్వామిని దర్శించి కున్నారు.

## రైతు భరోసా కేంద్రాలను సందర్శించిన ఏ.వో మల్లేష్ కుమార్

**సి. బెలగల్** సి. బెళగల్ మండలంలోని వివిధ గ్రామ రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ సందర్శించారు. బుధవారం ఆయన పోలకల్, ఎనగండ్ల ,ముడుమాల తదితర రైతు భరోసా కేంద్రాలను సందర్శించి, ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతులకు అనునిత్యం గ్రామ వ్యవ సాయ అధికారులు,అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం ఖరీఫ్ సీజన్లో రైతులకు కందులు, జీలుగ, వేరుశనగ, వరి విత్తనాలు సబ్సిడీ కి ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ఎరువులు కూడా ఇవ్వడం జరుగుతుంది. విత్తనాలు తీసుకోను వారు తమ గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ అధికారులను సంప్రదించి రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# 6 నెలల నుంచి పథకాలకు డబ్బులు బ్రేక్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పథకాల లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయకపోవడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. పదో తేదీన హైకోర్టు ఇచ్చినపర్మిషన్‌తో రూ. 14 వేల కోట్లను గత ఐదు నెలల నుంచి బటన్లు నొక్కినప్పటికీ లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయని నిధులను జమ చేసేందుకు ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నం సక్సెస్ కాలేదు. పదమూడో తేదీన పోలింగ్ ముగిసిన వెంటనే ఆ నిధులను లబ్దిదారుల ఖాతాల్లో వేయవచ్చని ఈసీ అనుమతి ఇచ్చింది. కానీ వారంరోజులు పాటి పోయిన తర్వాత కూడా పది శాతం లబ్దిదారుల ఖాతాల్లో కూడా నగదు జమ చేయలేకపోయారు. అందుకే ఆ రూ. పధ్నాలుగు వేల కోట్ల రూపాయలను దారి మళ్లించారని అస్మదీయ కాంట్రాక్టర్లకు చెల్లించారన్న ఆరోపణలు వస్తున్నాయి. మరో వైపు తమకు బిల్లులు చెల్లించాలంటూ ఆరోగ్యశ్రీ ఆస్పత్రులు సేవలు నిలిపివేశాయి. ఇప్పుడీ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీల్లోనే కాదు.. లబ్దిదారుల్లోనూ చర్చనీయాంశం అవుతోంది. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు చేయూత, ఈబీసీ నేస్తం, ఆసరా, విద్యాదీవెన, కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు జగన్ బటన్ నొక్కి 5 నెలలు అయినా నిధులు జమ చేయలేదు. ఈ 6 పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు మొత్తం రూ.14,165 కోట్లు జమ చేయాల్సి ఉంది. ఈ మొత్తాన్ని పదో తేదీన జమ చేస్తామని ఈసీ కి దరఖాస్తు చేసుకున్నారు. ఐదారు నెలల నుంచి జమ చేయకుండా పోలింగ్ ముందు ఎలా చేస్తారని ఈసీ అనుమతి ఇవ్వలేదు. అయితే హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఒక్క రోజు జమ చేయడానికి అవకాశం ఉంది. కానీ ఈసీ నుంచి ఆదేశాలు రాకపోవడంతో జమ చేయలేదు. చివరికి ఆ రోజున జమ చేయలేకపోయారు. ఇక పోలింగ్ అయిపోయిన తర్వాత 14వ తేదీన జమ చేసుకోవచ్చని ఈసీ అనుమతి ఇచ్చింది. కానీ 22వ తారీఖు వచ్చినా అరకొరగా మాత్రమే జమ చేశారు. నిధులన్నీ రెడీగా ఉన్నా ఎందుకు జమ చేయలేదన్న చర్చ ఇప్పుడు ఏపీలో జరుగుతోంది. పోలింగ్ అయిపోయిన తర్వాత ఇక లబ్బిదారులతో పనేముందని ఆ పధ్నాలుగు వేల కోట్లను దారి మళ్లిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపించారు. గవర్నర్ కు టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. ఈ కారణంగా చాలా స్వల్పంగా పథకాలకు నిధులు విడుదల చేశారు. లబ్దిదారులకు మొత్తం 14 వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉండగా, కేవలం 1500 నుంచి 2000 కోట్ల వరకు మాత్రమే చెల్లించినట్లు తెలుస్తోంది. అంటే పదిశాతం కూడా విడుదల చేయలేదు. మరి పథకాల కోసం సేకరిచిన రూ. 14వేల కోట్లు ఏమయ్యాయన్నది స్పష్టత లేకుండాపోయింది. కొత్త ఆర్థికసంవత్సరంలో కొత్త అప్పులకు అనుమతి రావడంతో రాష్ట్ర ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్ల అమ్మకాల రూపంలో రూ. 16 వేల కోట్ల రుణాన్ని సేకరించింది. ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం భారీగా రుణాలు సేకరిస్తుంది. ఇందులో భాగంగా ఇటీవల 50 రోజుల్లోనే 16 వేల కోట్లు రుణాన్ని సమీకరించింది. పథకాల కోసం సేకరించిన నిధులు, ఆర్బీఐ ద్వారా తీసుకుంటున్న అప్పులు క కాంట్రాక్టర్లకు కూడా భారీగానే చెల్లింపులు జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి నెలా రాష్ట్ర ఖజానాకు 14 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని అంచనా. రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం, కేంద్రం ఇచ్చిన నిధులు, పలు రుణాలు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులు కలిపి ఈ మొత్తం సమకూరుతుంది. రిజర్వ్‌బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను పరిశీలిస్తే రోజుకు 315 కోట్లు చొప్పున సేకరించినట్టయింది. అయినప్పటికీ ఈ మొత్తంలో అభివృద్ధికి కానీ, సంక్షేమం కోసం లబ్ధిదారులకు ఇచ్చింది కానీ నామమాత్రమేనని అంటున్నారు. నిధులన్నీ ఏమవుతున్నాయన్న ప్రశ్నకు సమాధానం రావడం లేదు.ఐదేళ్ల పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి పూర్తిగా సంక్షేమం పైనే దృష్టి కేంద్రీకరించారు. పథకాల లబ్దిదారులే తనకు ఓట్లేస్తారని గట్టి నమ్మకంతో ఉన్నారు. అయితే గత ఆరు నెలల నుంచి ఒక్క పథకానికీ నిధులు ఇవ్వలేదు. ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులు ఇవ్వకపోవడంతో తల్లిదండ్రుల్లో ఆగ్రహం వ్యక్తమయింది. అలాగే కోటి మంది వరకూ ఉన్న డ్వాక్రా మహిళలకు ఇవ్వాల్సిన ఆసరా నిధులు ఇవ్వలేదు. చేయూత బటన్ నొక్కినప్పటికీ డబ్బులు ఇవ్వలేదు. పథకాల లబ్దదారులంతా ఎంతో ఆశగా తమ ఖాతాల్లో నగదు పడుతుదని చూస్తున్నారు. కానీ ఎన్నికలకు ముందు ఇస్తామన్న ప్రభుత్వం తర్వాత ఎందుకు ఇవ్వడం లేదన్న అసంతృప్తి కనిపిస్తోంది. ఎన్నికల ఫలితాల్లో తేడా వస్తే.. ఇక పథకాల నిధులకు ఎవరిది బాధ్యతన్న అసంతృప్తి కనిపిస్తోంది. ప్రస్తుతం ఏపీ ఆర్థిక పరిస్థితి, పథకాల నిధుల గురించి అధికారులు ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు. నిధులు ఖర్చు చేయాలంటే .. ఎవరికైనా చెల్లింపులు చేయాలంటే కమిటీ ద్వారా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆ కమిటీ సీఎస్ నేతృత్వంలో ఉంటుంది కాబట్టి అడ్డూ అదుపూ లేకుండా చెల్లింపులు చేసుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఓ వైపు చిన్న చిన్న కాంట్రాక్టర్లు బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. తమకు పదిహేను వందల కోట్లు బిల్లులు రావాలని ఆరోగ్యశ్రీ ఆస్పత్రులు సేవలు నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నాయి. రానురాను పరిస్థితి మరింత దిగజారిపోతోంది. ఇలాంటి సమయంలో అధికారులు ప్రజలకు ఆర్థిక పరిసితి గురించి.. అప్పులు తెస్తున్న నిధుల గురించి.. వాటి వినియోగం గురించి ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## ఎమ్మెల్యే పిన్నెల్లిపై ఈసీ కేసు.?

**గుంటూరు :** ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.మే 13న ఎన్నికల రోజు పోలింగ్ బూత్ లోకి వెళ్లి ఓ ఈవీఎంను నేలకేసి కొట్టి ధ్వంసం చేశారు. అక్కడున్న వారిని బెదిరించి వెళ్లిపోవడం సీసీటీవీ ఫుటేజీలో చూడవచ్చు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పీఎస్ నంబర్ 202తో పాటు 7 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ రోజున ఈవీఎంల ధ్వంసం జరిగింది. పీఎస్ నంబర్ 202 లో జరిగిన ఘటనలో సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వెబ్ కెమెరాలో రికార్డ అయ్యారు. ఈవీఎంల ధ్వంసం ఘటనకు సంబంధించి కేసు దర్యాప్తులో సహకరించేందుకు పల్నాడు జిల్లా ఎన్నికల అధికారులు అన్ని పోలింగ్ స్టేషన్ల వీడియో ఫుటేజీని పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఈవీఎం పగలగొట్టిన వైసీపీ ఎమ్మెల్యే పేరును నిందితుడిగా చేర్చినట్లు పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని ఈసీ చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులు అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని సీఈవో ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడరని ఈసీ భావిస్తోంది. ఏపీలో ఎన్నికల సమయంలో చెలరేగిన అల్లర్లు, హింసపై ఏర్పాటు చేసిన సిట్ టీమ్.. తిరుపతి, అనంతపురం, పల్నాడు, జిల్లాల్లో 33 ఘటనలు నమోదైనట్లు గుర్తించింది. సిట్ ప్రాథమిక నివేదిక ప్రకారం పోలింగ్ హింసపై 33 కేసులు నమోదు కాగా, మొత్తం నిందితులు 1370 మంది ఉన్నారు. మొత్తం 33 కేసులు నమోదు కాగా, అందులో అధికంగా పల్నాడు జిల్లాలో 22 కేసులు, అనంతపురంలో 7, తిరుపతి జిల్లాలో 4 కేసులు నమోదు అయినట్లు సిట్ పేర్కొంది. ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు జరుగుతాయని తెలిసినా కొందరు పోలీసులు, అధికారులు నిర్లక్ష్యం చేశారని సిట్ బృందం పేర్కొంది.

## కొండుకుదురులో ఘనంగా ఆర్ల అక్కమ్మ జాతర

**- ఊరంతా గండ్ర దీపాలతో అమ్మవారి దర్శనానికి ఆడపడుచులు**

**పి గన్నవరం** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కొండుకుదురులో శ్రీశ్రీశ్రీ ఆర్ల అక్కమ్మ జాతర కు భక్తులు పోటెత్తారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన అమ్మవారి జాతర గండ్ర దీపాలతో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరి జనం అంతా ఒక్కసారిగా తలపై గండ్ర దీపాలతో అమ్మవారి దర్శనానికి వచ్చారు. గ్రామంలో ఉన్న ఆడపడుచులు మాత్రమే గండ్ర దీపాలు ఎత్తుకోవడం అచారం ఆనవాయితీగా వస్తుంది. గండ్ర దీపాలు వెలిగించి అమ్మవారికి దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటే కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా అక్కమ్మ అమ్మవారు పేరొందింది. పిల్లు లేనివారికి పిల్లులు కలగడం, పెళ్లి కనివారు అమ్మవారిని దర్శించుకుంటే పెళ్లిళ్లు జరుగుతాయని గ్రామస్తుల నమ్మకం. ఇతర రాష్ట్రాల తోపాటు ,ఇతర దేశాలలో ఉన్న ఊరు గ్రామస్తులు అమ్మవారి జాతరకు వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం ఆచారం..

## డ్రైవర్ సజీవ దహనం

**బాపట్ల** బాపట్లజిల్లా కొరిశపాడు మండలం లోని జాతీయ రహదారిపై మేదరమెట్ల వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కంటైనర్ లారీని, మరో ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆయిల్ ట్యాంకర్ ఇంజిన్ నుండి మంటలు చెలరేగాయి. అయితే ట్యాంకర్ క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ సజీవ దహనం అయ్యాడు. మృతుడు నెల్లూరు జిల్లా కు చెందిన కొట్లూరి శ్రీధర్ గా గుర్తించారు. సోప్ ఆయిల్ లోడుతో కృష్ణపట్నం పోర్టు నుండి గుంటూరు వెల్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. అయితే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటన పై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## రుణమాఫీ సవాల్...

**హైదరాబాద్ :** దాదాపు నెల రోజులపాటు లోక్‌సభ ఎన్నికల ప్రచారంతో రాష్ట్రంలో పాలన దాదాపుగా నిలిచిపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రచార సభలు నిర్వహించారు. కొన్ని నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. దీంతో పాలనపై దృష్టిపెట్టలేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోగా రైతుల రుణాలు మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సవాల్ చేశారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు పాలనతోపాటు రుణమాఫీపై దృష్టిపెట్టారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి ఎన్నిల సమయంలో హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో కూడా చేరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీ చేయలేకపోయింది. ఇప్పుడు రూ.2 లక్షలు అదీ ఒకేసారి చేయాలని రేవంత్ నిర్ణయించారు. ఇందుకు గడువు కూడా ఆయనే ప్రకటించారు. మూడు నెలల్లో నిధులు సమీకరించుకోవడం రేవంత్ ముందు ఉన్న అతిపెద్ద సవాల్. అయితే నిధుల విషయంలో రేవంత్ రెడ్డికి ఓ క్లారిటీ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జీతభత్యాలు తప్ప ఖజానా నుంచి ఎలాంటి చెల్లింపులు చేయడం లేదు. జూలై వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. దీంతో అప్పటి వరకు అదనపు ఖర్చులు ఏమీ లేనందున ప్రభుత్వ ఖజానాలో రూ. 30 వేల కోట్ల మిగులు ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ సొమ్ములతో రుణమాఫీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆగస్టు 15న రుణమాఫీ ప్రారంభించేలా రేవంత్ ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. మొదట రూ.25 వేల నుంచి క్రమంగా రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. రూ.2 లక్షల రుణం తీసుకున్నవారు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున చివరికి వారి రుణాలు మాఫీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## స్థలవివాదం.. 2రోజుల ఆలయం మేసివేత

**వరంగల్ :** స్థల వివాదం ఏకంగా వనదేవతలు సమ్మక్క, సారలమ్మ ఆలయం మూసివేతకు కారణం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం, పూజారుల మధ్య తలెత్తిన వివాదం తెలంగాణ కుంభమేళా అయిన సమ్మక్క సారలమ్మ ఆలయం మూసివేతకు కారణమైంది. వరంగల్ పాత సెంట్రల్ జైలు ఎదుట ఉన్న వెయ్యి గజాల స్థలాన్ని గతంలో ప్రభుత్వం తమకు కేటాయించిందని.. ఇప్పుడు ఆ స్థలాన్ని భద్రకాళీ ఆలయానికి కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మేడారం పూజారులు ఆరోపించారు.

ఆ స్థలాన్ని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండు రోజుల పాటు ఆలయం మూసివేసివేతకు నిర్ణయించారు. మే 29, 30 తేదీల్లో ఆలయానికి తాళాలు వేసి వరంగల్‌లోని సెంట్రల్ జైలు ఎదుట తమకు కేటాయించిన స్థలంలోనే ధర్నా చేపట్టనున్నట్లు పూజారులు తెలిపారు. వివాదానికి ప్రభుత్వమే కారణమని పూజారులు ఆరోపిస్తున్నారు. అమ్మవార్ల గద్దెల ఆవరణలో రెండు రోజుల క్రితం అర్చకులు, భాగస్వామ్య వర్గాల సమావేశం నిర్వహించారు. వరంగల్‌లోని మేడారం సమ్మక్క, సారలమ్మ కార్యాలయాలను ఖాళీ చేయించేందుకు ఒత్తిడి పెరుగుతోందని అర్చకులు ఆరోపించారు. ఆయా స్థలాలను అధీనంలోకి తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులపై మంత్రులు, ఎమ్మెల్యేలు ఒత్తిడి తెస్తున్నారని భద్రకాళి దేవస్థానం అర్చకులు సైతం చెబుతున్నారు. వాస్తవానికి 1972లో అప్పటి మంత్రి పోరిక జగన్నాయక్ వరంగల్‌లో మేడారం జాతర కార్యాలయానికి స్థలం కేటాయించారు.

అలాగే భద్రకాళి, మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయాల నుంచి నిధులు సేకరించి 2 కోట్లతో నగరం నడిబొడ్డున కార్యాలయాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు దేవాదాయ శాఖ అధికారులపై వత్తిడి పెంచుతున్నారు. దానిని వ్యతిరేకిస్తూ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు కేటాయించిన స్థలంలో కార్యాలయాన్ని కొనసాగించాలని మేడారం అర్చకులు కోరుతున్నారు. అయితే ప్రభుత్వం తమ వాదనలను పట్టించకోవడం లేదని, ఇందుకు నిరసనగా రెండు రోజుల పాటు అమ్మవార్ల దర్శనం నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 29, 30 తేదీల్లో మేడారంలో అమ్మవార్ల దర్శనాన్ని నిలిపివేసి ధర్నా నిర్వహించనున్నట్లు సమ్మక్క, సారలమ్మ పూజారులు తెలిపారు. అధికారులు స్పందించకుంటే జూన్ మొదటి వారంలో వరంగల్‌లో ఆందోళన చేపడతామని

## జడ్చర్ల ఛైర్మన్‌కు పదవీ గండం

**మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మికి పదవీ గండం నెలకొంది. సొంత పార్టీ కౌన్సిలర్లే ఆమెపై అవిశ్వాసానికి సిద్ధం అయ్యారు. అయితే చైర్మన్?తో పాటే వైస్ చైర్మన్‌పై కూడా అవిశ్వాసం తీర్మానం పెట్టాలని భావించినా అనివార్య కారణాల దృష్ట్యా ఉపసంహరించుకున్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఇద్దరు మహిళలే ఉండడంతో ప్రోటోకాల్?కే పరిమితం అవుతున్నారని అసంతృప్త కౌన్సిలర్ల చెబుతున్నారు. పాలనాపరమైన నిర్ణయాల్లో ఆలస్యం, ప్రజా సమస్యల పరిష్కారం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో మెజార్టీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. త్వరలోనే అవిశ్వాసానికి సంబంధించిన ఒక అడుగు ముందుకు పడే అవకాశం ఉంది. జడ్చర్ల మున్సిపాలిటీ లో మొత్తం 27 మంది కౌనిలర్లు ఉన్నారు. మొదట్లో బీఆర్ఎస్?కు 23మంది కౌన్సిలర్లు ఉండగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారిన నేపథ్యంలో ముగ్గురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఇప్పటికీ మెజారిటీ కౌన్సిలర్ల మద్దతు బీఅర్ఎస్ పార్టీకేఉంది. ఇటీవలే సమావేశమైన 19మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికే మొగ్గు చూపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్?ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చే యోచనలో ఉన్నారు.మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనుమతి కోసం అసంతృప్త కౌన్సిలర్లు వేచి చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందే ఈ అంశం తెరపైకి వచ్చినప్పటికి నాడు లక్ష్మారెడ్డి ఒప్పుకోలేదని తెలిసింది. అయితే పరిస్థితుల్లో మార్పు కనిపించకపోవడంతో మరోమారు అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తెచ్చారు కౌన్సిలర్లు. ప్రస్తుతం లక్ష్మారెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన కోసమే తీర్మానాన్ని పెండింగ్‌లో పెట్టారని పార్టీ వర్గాల సమాచారం. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత తీసుకొని చైర్మన్‌ని మారుస్తామని అసంతృప్త కౌన్సిలర్లు చెబుతున్నారు.

## తొమ్మిది నెమళ్ళు మృతి

**జమ్మలమడుగు** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని పెద్దముడియం మండలం నెమళ్లదిన్నె గ్రామం వద్ద కుందూ నదిలో తొమ్మిది నెమళ్లు విగత జీవులుగా పడి ఉన్నాయి. ఈ ఘటనలో పరిశీలించిన పోలీసులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీ అధికారులు ప్రాంతాన్ని సందర్శించి ఈ పక్షులు విష ఆహారం లేదా పిడుగుపాటుకు మరణించి ఉంటాయని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పూర్తి వివరాలు నెమళ్ల పంచనామా అనంతరం తెలుస్తుందని తెలిపారు.

## వ్యవసాయానికి సాయమెలా...

**హైదరాబాద్ :** ఈ సారి రుతుపవనాలు ముందస్తుగా పలకరిస్తాయని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఇక రైతులంతా సంబురాలు చేసుకుంటున్నారు. గత పాలకుల మాటలు నమ్మి వ్యసాయాన్ని ఆగం చేసుకున్న రైతాంగం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ పై గంపెడాశలు పెట్టుకుంది. రైతు బంధు, రైతు రుణమాఫీ అంటూ ప్రకటనలకే పరిమితమైన నాటి బీఆర్ఎస్ సర్కార్ హయాంలో వ్యవసాయం కొరకరాని కొయ్యగా మారిపోయింది. తెలంగాణలో వ్యవసాయం అంటేనే పట్టింపు లేకుండా పోయింది. ముఖ్యంగా కేసీఆర్ పదవి దిగే ముందు మూడు సంవత్సరాలలో రైతులు మరింతగా ఆగం అయ్యారు. ఈ మూడేళ్లుగా ప్రతి సీజన్ లో న్యూస్ పేపర్లలో పెద్ద ప్రకటనలు ఇచ్చి చేతులు దులిపేసుకోవడం తప్ప రైతులకు చేసిందేమీ లేదని నాటి కాంగ్రెస్ విమర్శిస్తూ వచ్చింది. పైగా రైతులు పండించిన పంటను కేంద్రమే కొనాలంటూ రైతులకు అందని సాయం అంతా కేంద్రం తీరుతోనే అని తెలివిగా కేంద్రం మీద నెట్టేసి చేతులు దులిపే?కున్నారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్. ప్రతి వర్షాకాలం సీజన్ లో ప్రభుత్వమే రైతులకు ఈ పంటలు వేసుకోమని, ఆ పంటలు వేసుకోమని చెప్పి తీరా నష్టం వస్తే పట్టించుకోకుండా ఢిల్లీ స్థాయిలో రైతు దీక్షలు చేపట్టి వచ్చారు కేసీఆర్. అయినా కేంద్రాన్ని ఒప్పించలేకపోయారుఅప్పట్లో దొడ్డు వడ్లు పండించవద్దని రైతులకు చెప్పింది బీఆర్ఎస్ సర్కార్. అయితే సన్నవడ్లు పండించిన రైతులకు కనీసం మద్దతు ధరనైనా ఇప్పించలేక చేతులెత్తేసింది. ఇంకోసారి వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా పప్పులు, నూనె గింజలు సాగు చేయాలని చెప్పింది. అక్కడిదాకా బాగానే ఉంది. అందుకు అవసరమైన విత్తనాలు తెప్పించలేకపోయింది బీఆర్ఎస్. అయినప్పటికీ నాటి సర్కార్ మాటలు నమ్మిన రైతులు పప్పులు, నూనెగింజలు, పండ్లు, కూరగాయలు సాగుచేశారు. మళ్లీ ఎప్పటిలాగానే వాళ్లను మార్కెటింగ్ సమస్య వెంటాడింది. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి మోసపోయిన రైతాంగం మళ్లీ వరి పండించే దిశగా అడుగులు వేశారు. పైగా ముందస్తు సాగు అంటూ ఓ సరికొత్త ప్రతిపాదన చేసింది బీఆర్ఎస్ సర్కార్. కానీ వర్షాలు ఆలస్యంగా రావడంతో కనీసం రైతులు నార్లు పోసుకునేందుకు ప్రాజెక్టులనుంచి నీళ్లు ఇవ్వకపోవడంతో ముందస్తు ప్రతిపాదన కూడా బెడిసికొట్టింది.2021 వానకాలంలో సన్నాల సాగు పెంచాలనే లక్ష్యంతో దొడ్డు రకం వడ్ల సాగుపై రాష్ట్ర సర్కారు ఆంక్షలు విధించింది. సన్నాలు అధికంగా పండిస్తే క్వింటాకు అదనంగా రూ.100 చొప్పున చెల్లిస్తామని నాటి సీఎం కేసీఆర్ స్వయంగా ప్రటించారు. దొడ్డు రకం విత్తనాల సప్లై కూడా తగ్గించడం, మంత్రులు, ఎమ్మెల్యేల దగ్గరనుంచి కలెక్టర్లు, ఏఈవోల దాకా ప్రచారం చేయడంతో ఆ ఏడాది రైతులు24 లక్షల ఎకరాల్లో సన్నరకాలు సాగు చేశారు. కానీ దొడ్డురకాలతో పోల్చినప్పుడు సన్నరకాలకు చీడపీడలు ఎక్కువ కావడంతో పెట్టుబడులు పెరిగాయి. తీరా దొడ్డు వడ్లతో పోల్చినప్పుడు ప్రతి ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడి తగ్గిపోయింది. దీనితో సన్నవడ్లకు క్వింటాల్ కు రూ.400 నుంచి రూ.500 వరకూ అధికంగా చెల్లించాలని రైతులు డిమాండ్ చే రూ. 100 ఎక్కువ ఇస్తామని చెప్పిన నాటి సీఎం కేసీఆర్ ఆ హామీని సైతం నిబెట్టుకోలేకపోయారు. దీంతో రైతులు ఎప్పట్లాగే దొడ్డు వడ్లకు మొగ్గుచూపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఒక్క కంది తప్ప మిగిలిన మెట్ట పంటలు సగటు విస్తీర్ణం కంటే తగ్గిపోతూవస్తున్నాయి. ఒకప్పుడు సగటున 5 లక్షల ఎకరాల్లో సాగయ్యే పల్లి 40 వేల ఎకరాలకు, 3.75లక్షల ఎకరాల్లో సాగయ్యే పెసర 2 లక్షల ఎకరాలకు, 7.5లక్షల ఎకరాల్లో సాగయ్యే సోయాబీన్ 1.5 లక్షల ఎకరాలకు పరిమితయ్యాయి. ఇక మక్క మీద గత సర్కారు కత్తి గట్టింది. మక్కలను కొనేది లేదని చెప్పడంతో ఒకప్పుడు14 లక్షల ఎకరాల్లో సాగయ్యే మక్క సగానికి సగం తగ్గిపోయింది. ఇక మిర్చి 2 లక్షల ఎకరాల్లో, కూరగాయలు లక్ష ఎకరాల్లో, అన్ని రకాల పండ్ల తోటలు కలిపి 5 లక్షల ఎకరాలకే పరిమితయ్యాయి2023లో ఎంతో ఆర్భాటంగా కేసీఆర్ సర్కార్ 'పెట్టుబడి తగ్గాలే..దిగుబడి పెంచాలే' అంటూ ఓ ఆకర్షణీయ క్యాప్షన్ తో వచ్చింది. దీని కోసం నాటి వ్యవసాయశాఖ మంత్రి పలువురు ఎమ్మెల్యేలు విదేశాలకు వెళ్లి మరీ అధ్యయనం చేసి వచ్చారు. ప్రతి క్లస్టర్ లో 400 ఎకరాలలో డైరెక్ట్ సీడింగ్ పద్ధతిలో వరిని ప్రతి జిల్లాలో 5 వేల ఎకరాలలో హైడెన్సిటీ కాటన్ సాగుచేయాలని నిర్ణయించారు. దీనివల్ల కూలీల ఖర్చు, విత్తనాలు, ఎరువుల వాడకం తగ్గి రైతులకు పెట్టబడి ఖర్చులు భారీగా అవుతాయని ఊదరగొట్టేశారు. అయితే హైడెన్సిటీ ప్లాంటింగ్ విధానం ఆచరణలో విఫలం అయింది.

పైగా ఫీల్డ్ లెవెల్ లో రైతులకు ఈ విధానంపై అవగాహన కల్పించడం, సమీకరించడంలో వ్యసాయ శాఖ ఫెయిలయింది. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సర్కార్ వ్యవసాయంపై దృష్టి సారించి, రైతులకు పంట సాయం అందించి వారు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తుందనే ఆశతో ఉన్నారు రైతులు

# తెలంగాణలోనూ బెట్టింగ్

**హైదరాబాద్ :** రాష్టంలో బెట్టింగ్‌ల సీజన్ నడుస్తోంది. అవి ఎఖఒ బెట్టింగ్?లు అనుకుంటే మీరు పప్పులే కాలేసినట్టే. మెదక్, జహీరాబాద్ స్థానాలపై పందెం రాయుళ్లు జోరుగా బెట్టింగ్ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. ఇప్పుడు కొంత మంది బెట్టింగ్ క్రికెట్ కోసం కాకుండా ఎక్కడ ఏ పార్టీ గెలుస్తుందని తెగ పందేలు కాస్తున్నారు. అవును ఇప్పుడు ఇలాంటి బెట్టింగులే ఎక్కువ నడుస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు అనే చర్చ బాగా జరుగుతుంది. గెలుపు గుర్రాలపై బెట్టింగులు కాస్తున్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ఎప్పుడు హాట్ టాపిక్?గా మారాయి. ఈ స్థానాల్లో గెలిచే గెలుపు గుర్రలపై రాజకీయ నేతలే కాకుండా.. సామాన్య ప్రజానీకం కూడా లక్షల్లో బెట్టింగ్ కాస్తున్నారు. రాష్ట రాజకీయాలలో ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాలు రసవత్తరంగా ఉంటాయి. ఏ రాజకీయ విశ్లేషకుడు కూడా ఈ స్థానాలపై ఖచ్చితమైన వివరణ ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. ఇక్కడి ప్రజలు కూడా ఎప్పుడు ఎలాంటి తీర్పు ఇస్తారో ఎవ్వరికి అంతుచిక్కని పరిస్థితి నెలకొంది. అందుకే రాష్టంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా అందరి చూపు ఉమ్మడి మెదక్ జిల్లా వైపే వుంటుంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి మెదక్ పార్లమెంట్ స్థానం1952 లో ఏర్పాడింది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం 2002లో డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సిఫార్సుల ఆధారంగా ఏర్పాటై 2008లో ఉనికిలోకి వచ్చింది.1980లో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీమతి ఇందిరాగాంధీ పోటీ చేసి గెలుపొందగా.. 2009లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సురేష్ షెట్కార్ గెలుపొందారు. అప్పటి నుంచి ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారాయి.కానీ గత పది సంవత్సరాలుగా ఆ కంచుకోటను బీఆర్ఎస్ పార్టీ ఆక్రమించుకుంది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో సీన్ మారింది. ఈ రెండు స్థానాల్లో గెలుపొందలని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో కృషి చేసింది. బీజేపీ కూడా అంతే స్థాయిలో వర్క్ అవుట్ చేసింది. గతంలో పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులు అందరు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. మిగిలిన పార్టీలు కూడా ఈ స్థానాలను సీరియస్?గా తీసుకున్నారు. ఈ స్థానాలు రాష్టంలోనే ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి నీలంమధు, బీజేపీ నుండి రఘునందన్ రావు, బీఆర్ఎస్ నుండి వెంకట్ రామ్ రెడ్డి పోటీ చేయగా.. ఇక జహీరాబాద్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ శెట్కర్, బీజేపీలో బీబీ పాటిల్, బీఆర్ఎస్ నుండి గాలి అనిల్ కుమార్ పోటీ చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్ని పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించడానికి బాగా కష్ట పడ్డాయి. ఆయ పార్టీలకు సంబంధించిన ఇతర రాష్టాల నేతలను సైతం తీసుకువచ్చి ప్రచారం చేయించడం ద్వారా ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. మే 13న ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగాయి. ఇదంతా ఒక వైపు అయితే, మరో వైపు తామే గెలుస్తాము అన్న విశ్వాసం రాజకీయ నాయకుల నుండి కార్యకర్తల వరకు, సామాన్య జనం కూడా ఈ రెండు స్థానాలపై లక్షల్లో పందేలు కాస్తున్నారు. ఒకరు డబ్బులతో పందేలు కాస్తుంటే.. మరికొందరు తమ స్థిరచర ఆస్తులను సైతం పందేల్లో పెడుతున్నారని సమాచారం. ఈ ఉత్కంఠకు తెర పడాలంటే ఇంకో 10రోజులు వేచి చూడాల్సిందే.

# సప్లిమెంటరీ పరీక్షలకు అంతా సిద్ధం

**విజయవాడ :** ఏపీ పదో తరగతి అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఎస్ఎస్సీ హాల్ టికెట్లను బోర్డు వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచింది. విద్యార్థులు నేరుగా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది సప్లిమెంటరీ పరీక్షలకు 1,61,877 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా మే 24 నుంచి జూన్ 3 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. అయితే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ఉదయం 8.45 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. ఏపీ 10వ తరగతి ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులతోపాటు ఇంప్రూవ్‌మెంట్ కోసం విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకావచ్చు.

### 685 పరీక్ష కేంద్రాలు

ఈ ఏడాది పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 1,61,877 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీరిలో 96,938 మంది అబ్బాయిలు, 64,939 మంది అమ్మాయిలు పరీక్షలు రాయనున్నారని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 685 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. ఈ పరీక్షల నిర్వహణకు 6,900 మంది ఇన్విజిలేటర్లతో పాటు 685 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 86 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 685 మంది చీఫ్ సూపరింటెండెంట్స్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఏపీ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్

మే 24 - ఫస్ట్ ల్యాంగ్వేజ్
మే 25 - సెకండ్ ల్యాంగ్వేజ్
మే 27 - ఇంగ్లిష్
మే 28- గణితం
మే 29- ఫిజికల్ సైన్స్
మే 30 - జీవ శాస్త్రం
మే 31 - సాంఘికశాస్త్రం
జూన్ 1 - కాంపోజిట్ విద్యార్థులకు ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2, ఓఎస్ఎస్ పేపర్-1
జూన్ 3 - ఓఎస్ఎస్ పేపర్-2

ఏపీ ఎస్ఎస్సీ సప్లిమెంటరీ పరీక్ష హాల్ టికెట్ డౌన్‌లోడ్ ఇలా?

విద్యార్థులు ఎబవ.జీజూ.ణనీల.తిని అధికారిక వెబ్‌సైట్‌పై క్లిక్ చేయండి.
హోమ్‌పేజీలోని "సాఅ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్ల డౌన్‌లోడ్ 2024" లింక్ పై క్లిక్ చేయండి.
కొత్త పేజీలో జిల్లా, స్కూల్ పేరు, విద్యార్థి పేరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి డౌన్ లోడ్ హాల్ టికెట్ పై క్లిక్ చేయండి. ఏపీ ఎస్ఎస్సీ సప్లిమెంటరీ హాల్ టికెట్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.సప్లిమెంటరీ అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకుని, ప్రింట్ తీసుకోండి.ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలుఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లను ఇవాళ బోర్డు విడుదల చేయనున్నట్లు సమాచారం. మే 24 నుంచి జూన్1వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ పరీక్షలను రోజుకు రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఆయా తేదీల్లో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

# హైదరాబాద్‌లో కొండెక్కిన చికెన్ ధరలు



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో మాంసప్రియులకు బ్యాడ్ న్యూస్. ఏపీ, తెలంగాణలో చికెన్, మటన్ ధరలు కొండెక్కాయి. గత వారం వరకూ రూ.200 ఉన్న కిలో చికెన్... రూ.300లకు చేరుకుంది. ఎండలు ఎక్కువగా ఉండడం, కోళ్ల దాణా ధరలు పెరగడంతో ఉత్పత్తి తగ్గిందని ఫౌల్ట్రీ రైతులు అంటున్నారు. కోళ్ల ఉత్పత్తి తగ్గడంతో మార్కెట్ లో డిమాండ్ పెరిగి, ధరలు భారీగా ఉన్నాయని వ్యాపారులు అంటున్నారు. అయితే పెరిగిన ధరలతో తమకు నష్టమేనని చికెన్ వ్యాపారులు అంటున్నారు. ధరలు పెరగడంతో విక్రయాలు తగ్గుతున్నాయని వాపోతున్నారు. ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారులు క్వాంటిటీ తగ్గిస్తున్నారు. కిలో తీసుకునే వాళ్లు అరకిలోతో సరిపెట్టుకుంటున్నారని వ్యాపారులు అంటున్నారు.ఏపీ, తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఎండలు ఎక్కువగా ఉండడంతో కోళ్ల ఉత్పత్తి తగ్గిందని ఫౌల్ట్రీ వ్యాపారులు అంటున్నారు. ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో కోళ్లు భారీగా చనిపోయాయని ఫౌల్ట్రీ రైతులు తెలిపారు. ఏప్రిల్ నెలలో కేజీ చికెన్ ధర రూ.200 నుంచి రూ.250 వరకు నడిచింది. కోళ్ల దాణా ధరలు పెరగడంతో కోళ్లు పెంపకాన్ని తగ్గించారు రైతులు. ఈ కారణాలతో చికెన్ ధరలు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు. చికెన్ ధరలు రూ.300లకు చేరితో... మటన్ ధరలు మరింత మంట పుట్టిస్తున్నాయి. కొద్ది రోజుల వరకు కిలో రూ.700 పలికిన మటన్ ధర ఇప్పుడు రూ.900 వరకు చేరింది. మండీ మార్కెట్ జీవాల రేట్లు పెంచేయటంతో మటన్ ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. మేకలు, పొట్టేళ్ల ధరలు అమాంతం పెంచేశారని చెబుతున్నారు. చికెన్, మటన్ ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారులు ముక్క ముట్టుకోవాలంటే కాస్త ఆలోచిస్తున్నారు. అయితే పెరిగిన ధరలు త్వరలోనే మళ్లీ తగ్గుముఖం పట్టాలని కోరుతున్నారు.హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో గత వారం కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.250 నుంచి రూ.280 వరకు పలికింది. ఇప్పుడు ఈ ధర ఏకంగా రూ. 300కు చేరుకుంది. మరో 15 రోజుల పాటు చికెన్ ధరలు ఇలానే ఉంటాయని మాంసం వ్యాపారులు చెబుతున్నారు. ఎండలు, వాతావరణ మార్పులతో కోళ్ల ఉత్పత్తి తగ్గిందని, దాణా, రవాణా ఖర్చులు కూడా పెరిగాయంటున్నారు. జూన్ వరకు ఈ పరిస్థితి ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్లో గత ఆదివారం స్కిన్ లెస్ కిలో రూ.270 వరకూ ఉండగా ఇప్పు డు రూ.40 పెరిగింది. కోళ్ల దాణా, రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయని.. ఇవి కూడా రేట్లు పెరగడానికి కారణమంటున్నారు వ్యాపారులు. ఇప్పటికే పెరిగిన కూరగాయలు, పప్పుల ధరలకు తోడు.. కోడికూడా సామాన్యుడికి అందనంటోంది. మొన్నటి వరకు వారం రోజులకు ఒకసారి తినాలనుకునేవాళ్లు.. ఇప్పుడు ఆలోచించి మరీ తీసుకుంటున్నారు. నెలకు నాలుగుసార్లు తినేవాళ్లు రెండుసార్లు తింటున్నారు. బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుని అనవసరపు ఖర్చులను తగ్గించుకుంటున్నారు. ఎవరైనా బంధువులు వచ్చినా.. నాన్‌వెజ్ పెట్టలేకపోతున్నామన్న బాధ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. బిర్యానీ, కర్రీపాయింట్లలోనూ గిరాకీ తగ్గిందని చెబుతున్నారు వ్యాపారులు. ఒకప్పుడు రోజూ 20 కిలోల వరకు అమ్మే వ్యాపారులు.. ఇప్పుడు 10 కిలోలతో సరిపెట్టాల్సి వస్తోందని చెబుతున్నారు.చికెన్ రేట్ల పెరుగుదలతో? రిటైల్ వ్యాపారులు కూడా డీలా పడిపోయారు. ఒకప్పుడున్నంత గిరాకీ ఇప్పుడు లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చికెన్ ధరలు పెరగడంతో రిటైల్ చికెన్ విక్రయాలు భారీగా పడిపోయాయని వ్యాపారులు తెలిపారు. వినియోగదారులు తగ్గారని, మొన్నటి వరకూ రోజుకు 20 కిలోల విక్రయాలు జరిగేవి.ఇప్పుడు 10 కిలోలకు మించడంలేదని ఓ వ్యాపారి తెలిపారు.

## ఆ ముద్ర పోవడానికి
# పవన్ ప్రయత్నం

**కాకినాడ :** పవన్ కళ్యాణ్ స్థానికేతరుడు. ఆయనొక సినీ సెలబ్రిటీ. ఆయన ఎక్కడుంటారో తెలియదు. స్థానికంగా ఉండరు. ప్రజా సమస్యలు పరిష్కరించలేరు.. వైసిపి ఎన్నికల ప్రచారంలో చెప్పుకొచ్చిన అంశాలు ఇవి. ఆయనకు ఓటు వేయొద్దని చెప్పేందుకు రకరకాల కారణాలు చూపారు. ముఖ్యంగా స్థానికేతరుడు అన్న ముద్ర వేశారు.అయితే ఇప్పుడు పోలింగ్ ముగిసింది. రెండు వారాల్లో ఫలితం తేలనుంది. ఈ తరుణంలో తనపై జరిగిన ప్రచారానికి గట్టి సమాధానం ఇచ్చారు పవన్. పిఠాపురం నియోజకవర్గంలో రంగంలోకి దిగారు. ప్రజలకు తాను అండగా ఉంటానని సంకేతాలు పంపించగలిగారు.జనసేన కు చెందిన ఓ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. దీనిపై వెంటనే స్పందించారు పవన్. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వర్మతో పాటు జనసేన యాక్టివ్ నాయకులను అప్రమత్తం చేశారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాల అండగా నిలవాలని ఆదేశించారు. తక్షణ సాయంగా స్వయంగా లక్ష రూపాయలను ప్రకటించారు. ఆ మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేయాలని సూచించారు. మరోవైపు పవన్ స్పందించిన నేపథ్యంలో జనసైనికులు సోషల్ మీడియా వేదికగా విరాళాలను సేకరించారు. ఇలా రెండు లక్షల రూపాయలను వసూలు చేసి బాధిత కుటుంబానికి అందించారు.అయితే ఈ విషయంలో పవన్ శరవేగంగా స్పందించడాన్ని జనసైనికులు సంతోషిస్తున్నారు. బాస్ యాక్షన్ లోకి దిగారని వ్యాఖ్యానిస్తున్నారు.పవన్ పై వైసీపీ అభ్యర్థి వంగా గీత సైతం ఎటువంటి విమర్శలు చేయలేదు. కేవలం వారి పార్టీ నాయకులు మాత్రం అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారం ప్రారంభం నాటి నుంచి వంగా గీత పవన్ పై స్థానికేతర ముద్రకి ప్రయత్నించారు. స్థానికురాలైన తనకు కాకుండా.. పవన్ ను ఎన్నుకుంటే న్యాయం జరగదని.. తనతోనే పిఠాపురం అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు. ఒక పార్టీ అధినేతగా, సినీ సెలబ్రిటీగా మీకు న్యాయం చేయలేరని కూడా పిఠాపురం ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. అయితే ఈ వాయిస్ ప్రజల్లోకి వెళ్ళింది. కానీ పవన్ ఇమేజ్ ముందు పని చేయలేదు. అందుకే పవన్ స్థానికేతర ముద్ర తొలగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎమ్మెల్యేగా గెలుపొందకముందే నియోజకవర్గానికి సంబంధించి ఇటువంటి కార్యక్రమమైన పార్టీ శ్రేణులతో జరిపిస్తున్నారు. ఆర్థిక సాయం అందిస్తున్నారు. అవసరమైతే నేరుగా తానే వస్తానని చెబుతున్నారు. అయితే పవన్ ఈ తరహా ప్రయత్నాలను జనసేన నేతలు ఆహ్వానిస్తున్నారు. ముమ్ముందు పవన్ స్థానికేతర ముద్రను అధిగమిస్తారని భావిస్తున్నారు.

# విజయనగరంలో సీఎస్...

**విజయనగరం :** ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి సీక్రెట్‌గా పర్యటించడంపై రకరకాల అనుమానాలు మొదలయ్యాయి. సోమవారం అకస్మాత్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాల పనులను పరిశీలించారు. ఇదే అంశం ఏపీ వ్యాప్తంగా చర్చ మొదలైంది. ఇంతకీ సీఎస్ పర్యటన వెనుక ఏం జరుగుతోంది? ఇలా రకరకాల ప్రశ్నలు వెంటాడుతున్నాయి.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి విజయనగరం జిల్లాకు వెళ్లారు. అక్కడ భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను పరిశీలించారు. ముఖ్యంగా టెర్మినల్ భవనంతోపాటు రన్ వే, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ భవనాల పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత చిన్నపాటి సమీక్ష చేయడం, అనుకున్న సమయానికి పూర్తి కావాలని కాంట్రాక్ట్ సంస్థకు ఆదేశించారు.

నిర్మాణాల పనులను జీఎంఆర్ సంస్థ చూస్తోంది. ఇదిలావుండగా నిర్మాణాల పనులు సక్రమంగా జరగలేదని ఫిర్యాదుల నేపథ్యంలో సీఎం జవహర్‌రెడ్డి విజిట్ చేశారన్నది అధికారుల నుంచి బలంగా వినిపిస్తున్నమాట. సీఎస్ వస్తున్న విషయాన్ని అధికారులు గోప్యంగా ఉండడంపై ఏం జరుగుతోందన్న చర్చ రాజకీయ నేతల్లో మొదలైంది.అసలే వేసవికాలం తాగునీరు సమస్యను పక్కనబెట్టి ఎయిర్‌పోర్టు నిర్మాణాల పనులకు సీఎస్ రావడంపై రకరకాలుగా చర్చించుకుంటున్నారు. అకాల వర్షాలు చాలా జిల్లాలను ఇబ్బందిపెట్టాయి. దీనికితోడు ఈసారి రుతుపవనాలు ముందుగా వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఎన్నికల ఫలితాలకు సమయం ఉండడంతో వాటిపై దృష్టి పెట్టాల్సిన సీఎస్, భోగాపురం పనులపై ప్రత్యేకంగా రావడమేంటని అంటున్నారు.గతంలో కూడా ఆయన ఓసారి విశాఖపట్నం వచ్చారు. ఈ విషయం కూడా ఎవరికీ తెలీకుండా సీక్రెట్‌గా వచ్చారు. ఇప్పుడు భోగాపురం వంతైంది. సీఎస్ వ్యవహారశైలిని గమనించిన వాళ్లు మాత్రం వెనుక ఏదో జరుగుతుందని అంటున్నారు.

# సున్నపు బట్టి వద్ద ట్రావెల్స్ బస్సు బోల్తా

## - డ్రైవర్ మృతి..ప్రయాణికులకు గాయాలు

**నెల్లూరు** నెల్లూరు జిల్లా సున్నపు బట్టి ప్రాంతంలో 45వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది,ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టి,ఎదురుగా వస్తున్న లారీ ని ఢీ కొట్టడం తో బస్సు డ్రైవర్ శీను మరణించాడు,10 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విజయవాడ నుండి చెన్నై వెళ్తున్న స్లీపర్ కోచ్ బస్సు డివైడర్ ను ఢీకొని కావలి వైపు వెళ్తున్న లారీను ఢీకొనడంతో బస్సు బోల్తా పడినట్లు పోలీసులు తెలిపారు..ఈ ప్రమాదంలో బస్సులోని పదిమంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన అంబులెన్స్ లో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 'రూమ్ టు రీడ్‌కు అనూహ్య స్పందన

**కరీంనగర్ :** విద్యాబోధనే కాదు, కావాల్సిన కథలు, విని గత చరిత్రను తెలుసుకునే అవకాశం ఉంది. అందుకు రోజులో కొంత సమయాన్ని నైపుణ్య పెంపు, లేదా వికాస వృద్ధికి కేటాయిస్తే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఈ రోజుల్లో ఇంటింటా కంప్యూటర్, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ ఏదో ఒకటి ఉంటున్న నేపథ్యంలో పఠనా నైపుణ్యాలు పెంచే వెబ్ సెట్లు రూపుదిద్దుకున్నాయి.ఆన్లైన్ గేములకు అత్తుకుపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను కథలు చదివేలా ప్రోత్సహించాలి. పాఠ్య పుస్తకాలలోని పాఠాలను కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకొని చదువుకోవచ్చు.పఠనాసక్తి పెంచాలనే రూమ్ టు రీడ్ సంస్థ లిటరసీ క్లౌడ్ వెబ్సైట్ రూపొందించింది. ఇందులో ఎనిమిది భాషల్లో ఉన్న కథలను పొందుపర్చింది. ఈ కథలను చదవడంతో ప్రాథమిక దశలో విద్యార్థుల్లో మౌఖిక భాషా వికాసం, అభ్యసనాసామర్థ్యం వృద్ధిచెందుతుంది.'రూమ్ టు రీడ్' సంస్థ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ సమన్వయంతో వేసవి సెలవుల్లో నచ్చిన కథలు చదివేందుకు లిటరసీ క్లౌడ్ వెబ్ సైట్ ను అభివృద్ధి చేశారు. మౌఖిక భాషాభివృద్ధి, అభ్యసన సామర్థ్యాల పెంపు, విషయ అవగాహన శక్తి పెంపొందించుకోవడానికి ఇది దోహదపడుతుంది. పిల్లల స్థాయిని బట్టి ఆకర్షణీయ బొమ్మలతో హిందీ, ఆంగ్లంతోపాటు ఎనిమిది భాషల్లో 1200 పైచిలుకు పుస్తకాలను వెబ్సైట్లో ఉంచారు. ఆంగ్లంలో 406, తెలుగులో 117, మరాఠీ, హిందీ, గుజరాతీ, కన్నడ భాషల్లోనూ కథలను ఉంచారు.గూగుల్ సెర్చ్ ప్రతిబిజూబు://బబిజీణతినిణ.శ్రీతిబివతీజీఞ.ఎఞ.శ్రీనీబీట.నీతీణ/ వెబ్ సైట్ ను ఓపెన్ చేయాలి. ఇందులో కోరిన భాషలో కథల పుస్తకాలను ఎంచుకొని చదువుకోవచ్చు. అనంతరం సంబంధిత కథను ఇతరులకు చెప్పడం, బొమ్మలు గీయడం, వ్యాక్యాల్లో రాయడం ద్వారా విద్యార్థి భాషా నైపుణ్యాన్ని పెంచుకోవచ్చు.జిల్లాలో అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లల వాట్సాప్ గ్రూపులో ఈ వెబ్సైట్పై అవగాహన కల్పించి ఉపయోగించుకునేలా చూడాలి. తల్లిదండ్రులు కూడా ఈ కథలను వినడానికి మొబైల్ ఫోన్లను పిల్లలకు ఇచ్చి పర్యవేక్షించాలి. ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి కూడా కథలు వినవచ్చు.కరోనా సమయంలో పాఠశాలలు మూతపడి పిల్లలు చదువుకు దూరమవుతున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా విద్యావంతులు వినూత్న ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు శతక పద్యాలను ఆడియో రికార్డింగ్ చేసి కృత్య పత్రాలు తయారు చేశారు.విద్యా శాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి(ఎస్ఈఆర్టీ) ఆధ్వర్యంలో పుస్తకాలలోని పాఠాలను రికార్డింగ్ చేసి విద్యార్థులకు అందుబాటులో వెబ్సైట్లో పెట్టారు. కేబీ. శర్మతోపాటు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్తోపాటు కొందరు తెలుగు పండితులు, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలను ఆడియో రికార్డింగ్ చేశారు. పాఠ్య పుస్తకంపై ఉండే క్యూఆర్ కోడ్ సహాయంతో పాఠాలను వినవచ్చు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 1,19,680, జగిత్యాల జిల్లాలో 1,31,948, పెద్దపల్లి జిల్లాలో 84,069, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 65,466 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వేసవిలో బాలల అభ్యసనాసామర్థ్యం పెంచేందుకు, ఆసక్తి ఉన్న కథలను చదివించడం.. వినేలా చూడాలని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.విద్యార్థులు ఏ రోజుకారోజు కొత్త కథను వినేందుకు రూమ్ టు రీడ్ సంస్థ టోల్ ఫ్రీ నంబర్ ను ప్రకటించింది. 040-4520-9722 నంబర్ కు డయల్ చేయడం ద్వారా విద్యార్థులకు అభిరుచి కల్గించే తెలుగు కథలు వినవచ్చు. లిటరసీ క్లౌడ్ వెబ్సైట్, క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని శ్రవణ, పఠనా నైపుణ్యాలను పెంచుకోవచ్చు

# రేవంత్ ఆశలు తీరేనా

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి సింగిల్ గా 125 సీట్లు వచ్చినా.. చాలంటున్నారు. 125 సీట్లతోనైన కేంద్రంలో కాంగ్రెస్ తన మిత్ర పక్షాలతో కలుపుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని చెబుతున్నారు. అయితే రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు..కాంగ్రెస్ సానుభూతిపరులకు రుచించినా.. వాస్తవం అలా ఉండే పరిస్థితులే ఉండవంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇండియా కూటమిలో చాలానే ప్రాంతీయ పార్టీలున్నాయి. కాకలు తీరిన ప్రాంతీయ పార్టీల నేతలందరూ..ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్తో కలిసి నడిచారు.అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు కాంగ్రెస్ కు గనుక సుమారు 125 సీట్లు వస్తే..ఇండియా కూటమిలోని భాగస్వామ్యపక్షాలు ఏ మేరకు ఆ పార్టీకి మద్దతిస్తాయని అంశంపై రకరకాల చర్చలు ఉన్నాయి. టీఎంసీ అధినేత మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్లో ఈసారి బిజెపికి గట్టి పోటీనే ఇస్తున్నారు. టిఎంసి ఎంత కాదనుకున్నా..వెస్ట్ బెంగాల్లో చెప్పుకోదగ్గ లోక్సభ స్థానాలనైతే గెలుచుకోగలదు. అయితే కాంగ్రెస్ కనుక 125.. లేదా కాస్తా అటు ఇటు సీట్లు వచ్చినప్పటికీ..ఈమె మాత్రం ఆ పార్టీకి మద్దతు ఇచ్చే ఛాన్సెస్ అంతంతేననే అభిప్రాయం ఉంది. బెంగాల్లో బిజెపి ప్రాబల్యాన్ని తగ్గించాలని మమత ఎప్పటి నుంచో చూస్తుంది. అందువల్ల ఈసారి ఎన్నికల్లో బిజెపి మ్యాజిక్ ఫిగర్ దాటకపోతే..టిఎంసి ఆ పార్టీతో జతకట్టే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బిజెపితో టీఎంసీ జత కడితే బెంగాల్లో ఆటోమేటిక్ గా భాజపా ప్రభావం తగ్గే పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే దీదీ అవసరమైతే వ్యూహాత్మకంగా ఎన్నికల తర్వాత బిజెపితో కూడా వెళ్ళొచ్చంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.మరోవైపు బిజెడి,ఎన్సీపి పార్టీలు కూడా ఇదే ఫార్ములాను అనుసరించవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే కాంగ్రెస్ పార్టీకి 125 సీట్లు వచ్చినా.. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు సన్నగిల్లుతాయి. బిజెపి మాత్రం 220 స్థానాలను సాధించి సర్కార్ ను ఏర్పాటు చేసే ఛాన్సెస్ కనిపిస్తున్నాయి. అంతేకాక వైసిపి వంటి పార్టీలు కాంగ్రెస్ కు అసలు మద్దతు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ బలీయంగా లేనప్పుడు..బలమైన బిజెపికి మ్యాజిక్ ఫిగర్ సీట్లు రానప్పటికీ.. భాజపాకే మద్దతివ్వడం ఉత్తమమనే ఒపీనియన్ లో జగన్ ఉండొచ్చని చెప్తున్నారు విశ్లేషకులు. ఏ రకంగా చూసినా.. రేవంత్ చెప్పినట్లు 125 సీట్లు వచ్చినా.. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు అసలే కనిపించడం లేదు.

## చేతిలో కత్తితో నగ్నంగా వ్యక్తి సంచారం..
## భయాందోళనలో స్థానికులు

**అవనిగడ్డ** అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లిలో మంగళవారం రాత్రి కోమలా నగర్ ఎస్టీ కాలనీకి చెందిన శివ అనే వ్యక్తి ఒళ్ళంతా రక్తంతో నగ్నంగా కత్తి పట్టుకొని రోడ్లపై తిరిగాడు. అతనిని చూసి గ్రామస్థులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. గుడారాల వద్ద ఘర్షణలో గాయపడిన శివ తిన్నగా పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్లి కూర్చున్నాడు.
స్టేషన్ ఆవరణలో, బయట రోడ్డు మీద నగ్నంగా కూర్చుని రచ్చ చేశాడు. పోలీస్ సిబ్బంది వెంటనే ఈ సమాచారం అధికారులకు, అతని బంధువులకు అందించి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది..

## పోలీసు స్టేషన్ ముందు ఎస్ఐ భార్య అందోళన

**సిద్దిపేట** కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ముందు మంగళవారం రాత్రి స్థానిక ఎస్ఐ భార్య ఆందోళనకు దిగింది. కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు రెండేళ్లుగా తనను దూరం పెడుతున్నాడని భార్య మానస ఆరోపణ. ఇద్దరి పిల్లల్ని దూరంగా ఉంచి తాను చనిపోయినట్టు చెప్పి దూరం పెట్టారని అంటోంది. వేరొక మహిళను పెళ్లి చేసుకున్నందుకే తనను దూరం పెట్టాడని ఆరోపించింది.
తనకి న్యాయం చేసి తన ఇద్దరి పిల్లల్ని తనకు అప్పగించాలని డిమాండ్ చేసింది. పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటోంది. కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకి దిగింది.

# తెరపైకి మరో రియల్ మోసం

**మెదక్ :** వాళ్లంతా పైసా పైసా కూడబెట్టి రాజధాని నగరానికి సమీపంలో ఉన్నదని ఓ వెంచర్‌లో ఫ్లాట్లు కొనుగోలు చేశారు. విక్రేతలు ఫ్లాట్ల గురించి వివరించి, మురికినీటి కాల్వలు, పార్కులు, దారుల గురించి వివరించి అమ్మేశారు. ఇప్పుడు అక్కడ ఇల్లు కట్టుకోవడానికి కొనుగోలు దారులు వెళ్లడంతో వారికి దారి లేదని ఆ భూమి యజమాని చెప్పడం ఖంగుతిన్నారు. తమకు సహాయం చేయాలని పోలీసులను ఆశ్రయించి న్యాయ పోరాటానికి దిగారు. ఈ ఘటన మేడ్చల్ మండలం గౌడవరంలో వెలుగులోకి వచ్చింది.మేడ్చల్ మండలం, గౌడవెల్లి గ్రామంలోని 939, 1000, 1001 సర్వే నెంబర్లలోని 8 ఎకరాల 15 గుంటల భూమిని యజమానులైన ఏర్పుల రూన్సీ లక్ష్మీ, ఏర్పుల కృష్ణ, ఏర్పుల లక్ష్మణ్ నుంచి హనీషా హోమ్స్ సంస్థ నిర్వాహకులు ఫణీందర్, సంజీవరావు తీసుకుని వెంచర్లు వేశారు. 180, 200 గజాల చొప్పున మొత్తం 118 ఫ్లాట్లుగా విభజించారు. ఈ ఫ్లాట్లలోకి వెళ్లడానికి 1015 సర్వే నెంబర్‌లోని 13 గుంటల భూమిని రోడ్డుగా కొనుగోలుదారులకు చూపించారు.

రాజధాని నగరానికి దగ్గరలో ఉండటం, ఫ్లాట్లు కూడా అందుబాటులో ధరలో ఉండటంతో మేడ్చల్‌తోపాటు హైదరాబాద్, సిద్దిపేట, గజ్వేల్, నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ సహా పలు ప్రాంతాలకు చెందిన వారు ఇందులో ఫ్లాట్లు కొనుక్కున్నారు. మొత్తం 118 ఫ్లాట్లు అమ్ముడుపోయాయి.తాజాగా లేఔట్‌లో చూపిన దారిని మూసివేసి, ఆ దారిని ఉపయోగించే హక్కు ఎవరికీ లేదంటూ ఆ భూమి యజమాని హరి ప్రసాద్ అడ్డుకుంటున్నారని ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారు భోరుమంటున్నారు. ఆర్మూర్‌కు చెందిన పరమేశ్, నగరానికి చెందిన రవీందర్, ఎటిగడ్డ కిష్టాపూర్‌కు చెందిన కవిత, కుత్బుల్లాపూర్‌కు చెందిన జయరాంతోపాటు బాలరాజు, వెంకట్ రెడ్డి, వెంకటరమణ, అశోక్, బాలరాజ్, తదితరులు ఆందోళన చెందుతున్నారు. ఫ్లాట్లు కొనేటప్పుడు చూపించిన దారికి సంబంధించి 2018లోనే ఎంఓయూ జరిగిందని, అందుకు సంబంధించిన పత్రాలను కూడా వారు చూపిస్తున్నారు. ఇప్పుడు రోడ్డు లేదంటూ ఇబ్బంది పెట్టడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు.మల్లన్నసాగర్‌లో పోయిన భూమికి వచ్చిన డబ్బులతో ఈ ఫ్లాటు కొన్నామని కవిత తెలిపారు.

అక్కడ భూమి పోయినా ఇక్కడ దొరికిందని సంతోషపడ్డామని, కానీ, రోడ్డు లేదని ఇప్పుడు ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. రోడ్డు ఉన్నదనే కదా ఫ్లాటు కొనేది.. అప్పుడు రోడ్డు ఉందని చూపించిన వ్యక్తి ఇప్పుడు గేటు పెట్టాడని, గోడ కట్టాడని అన్నారు. పైసా పైసా పోగు చేసుకుని ఇల్లు కడదామనుకుంటే ఇబ్బంది పెడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. దారి కోసం ఒక్క ఫ్లాటుకు రూ. 2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని వాపోయారు.ఆరేళ్ల కింద ఫ్లాటు కొన్నానని, తన మిత్రుడితో కూడా 200 గజాల ఫ్లాటు ఇప్పించానని పరమేశ్ చెప్పారు. ఫ్లాటు కొనుగోలు సమయంలో హరిప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు చూపించిన రోడ్డును.. ఇప్పుడు లేదని డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.
ప్రహరీ గోడ కట్టి, అక్కడికి వెళ్తే రాళ్లతో దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గౌడవెల్లి ఫ్లాట్ల యజమానుల ఫిర్యాదుపై సీఐ సత్యనారాయణ వివరణ కోరగా.. స్పందించారు. న్యాయం ఎటు వైపు ఉంటే తాము అటు వైపే నిలుస్తామని స్పష్టం చేశారు. చట్ట పరిమితులకు లోబడి బాధితులకు న్యాయం చేస్తామని వివరించారు.

# విభజన చట్టానికి పదేళ్లు

పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం హైదరాబాద్ ఈ ఏడాది జూన్ 2వతేదీ నుంచి తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. రాష్ట్ర విభజన సమస్యలపై మే 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లపాటు ఇచ్చిన హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథి గృహం వంటి భవనాలను జూన్ 2వతేదీ తర్వాత స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఏపీ అభ్యంతరం చెప్పడానికి కూడా ఏమీ లేదు.

### ఢిల్లీ తెలంగాణ భవన్ సమస్య పరిష్కారం

ఈ ఏడాది మార్చి నెలలో కేంద్రం రెండు రాష్ట్రాలకు భూ కేటాయింపులు చేయడంతో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌పై వివాదం సద్దుమణిగింది. విభజన చట్టం ఆధారంగా 58:42 ప్రకారం రెండు రాష్ట్రాలు భవన్ ఆస్తులు పంచుకున్నాయి. అశోకా రోడ్డుతో పాటు శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో కలిపి రెండు రాష్ట్రాలకు ఉమ్మడిగా 19. 733 ఎకరాల భూమి ఉంది. అశోకా రోడ్డులోని 8. 726 ఎకరాల్లో ఏపీ-తెలంగాణ భవన్ ఉంది. ఉమ్మడి భవన్ లో ఏపీ వాటా 4.3885 ఎకరాలు (విలువ రూ.1,703.6 కోట్లు), తెలంగాణ వాటా 4.3375 ఎకరాలు (రూ.1,694.4 కోట్లు)గా ఉంది. 0.511 ఎకరాల రోడ్డులో రెండు రాష్ట్రాలకు చెరో 0.2555 ఎకరాలు (రూ.160 కోట్లు) ఉంది. ప్రస్తుతం తెలంగాణ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.082 ఎకరాలు (రూ.1,614.40 కోట్లు), నర్సింగ్ హాస్టల్ 3. 367 ఎకరాలు (రూ.1,318 కోట్లు) ఉంది. ఏపీ కింద ఉన్న శబరి బ్లాక్ 4.133 ఎకరాలు (రూ.1,623.60 కోట్లు), పటౌడీ హౌస్ లోని 7.640 ఎకరాలు (రూ.2,394 కోట్లు) ఉంది. శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో 7.640 ఎకరాల విస్తీర్ణంలోని పటౌడీ హౌస్ వేరుగా ఉంది. తెలంగాణ ఆవిర్భవించి పదేళ్లు అవుతున్నందున తెలుగు రాష్ట్రాలు సామరస్య పూర్వకంగా చర్చించుకొని విభజన వివాదాలను పరిష్కరించుకోవాలన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ రాజకీయ కారణాల వల్ల.. సమస్యలకు పరిష్కారం లభించడంలేదు. అసలు చర్చలే జరగడం లేదు. కేంద్రం పట్టించుకోవడం లేదు.

# మోదీ, రాహుల్ స్పీచ్‌లపై ఈసీ సీరియస్

మల్లికార్జున్ ఖర్గేలకు తమ స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల నియమావళి ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈసీ నెల రోజుల క్రితమే నోటీసులు ఇచ్చింది. వీటికి స్పందించి ఆయా పార్టీలు తమ స్పందన తెలిపాయి. దీనిపై స్పందించిన ఈసీ బీజేపీ స్టార్ క్యాంపెయినర్లను మతపరమైన ప్రసంగాలు చేయవద్దని ఆదేశించింది. అలాగే విపక్ష కాంగ్రెస్ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేయవచ్చని చెప్పడం మానుకోవాలని ఆదేశించింది. ప్రధాని నరేంద్ర మోదీపై ప్రతిపక్షాలు, రాహుల్ గాంధీ, ఖర్గేలపై అధికార పార్టీ ఫిర్యాదులు చేయడంతో ఏప్రిల్ 25న బీజేపీ, కాంగ్రెస్ అధ్యక్షులకు ఈసీ నోటీసులు పంపింది. అయితే ఈసీ తమ నోటీసుల్లో ప్రధాని మోడీ పేరును కానీ రాహుల్ గాంధీ పేరును కానీ ఎక్కడా పేర్కొనలేదు. కేవలం స్టార్ క్యాంపెయినర్లుగానే పేర్కొంటూ ఈ నోటీసులు పంపింది. ఎన్నికల నియమావళిని వీరు ఉల్లంఘించకుండా చూడాలని తమ ఆదేశాల్లో ఈసీ పేర్కొంది. రెండు పార్టీల అధ్యక్షులకు ఇచ్చిన ఆదేశాలలో, గతంలో తమ నోటీసులకు వారి స్పందన ఆమోదయోగ్యం కాదని ఈసీ పేర్కొంది. దీనికి కారణం రెండు పార్టీలు తమ స్టార్ క్యాంపెయినర్లను సమర్థించుకోవడమే. ఏప్రిల్ 25న నోటీసులు ఇచ్చి తర్వాత ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఇరు పార్టీలపై వచ్చిన ఫిర్యాదులను ఈసీ తాజా ఆదేశాల్లో గుర్తుచేసింది. ఇప్పటికీ వారి స్టార్ క్యాంపెయినర్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మానుకోలేదని తెలిపింది.

# అది మా వైఫల్యమే

## అందుకే ఓడాం

తెలంగాణలో వరంగల్ - నల్లగొండ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థికి మద్దతుగా కేటీఆర్ ప్రచారం చేసారు. అందులో భాగంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. తమ ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు చెప్పుకోలేక స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని కేటీఆర్ పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి కూడా యువతకు దూరమయ్యాం. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచి కూడా వారికి దూరమయ్యాం. ఇలా చేసింది చెప్పుకోలేక ఓడిపోయామన్నారు కేటీఆర్. పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు.

### నమ్మారు - మోసపోయారు

ఈ ఎన్నికలతో ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు తారు మార అయ్యేది లేదని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేసీఆర్ తో సహా తమ పార్టీ నేతలు మోసపోకండి.. గోసపడుతామని చెప్పామని గుర్తు చేసారు. ప్రజలు కాంగ్రెస్ వాగ్ధానాలు నమ్మి కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారన్నారు. ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పుకొచ్చారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరారు. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించాలని సూచించారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించాలన్నారు.

### ఆలోచన చేయండి

తనకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దస్త్రంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడరని కేటీఆర్ గుర్తు చేసారు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి 2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారన్నారు. ఆరు నెలలు గడిచిపోతున్నదని ఎద్దేవా చేసారు. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని కేటీఆర్ కోరారు.రైతు భరోసా 15 వేలు ఇస్తా భూయజమాలకు కాదు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తానని రేవంత్ చెప్పి మోసం చేసారని కేటీఆర్ ఆరోపించారు.

# తిరుమల శ్రీవారి సేవలో సీఎం రేవంత్ రెడ్డి

ఆశీర్వచనాలు అందించారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి తీర్థ ప్రసాదాలు అందించారు. దర్శనం అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో నీటి సమస్యలు తీరి సకాలంలో వర్షాలు కురిశాయని చెప్పారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు సౌకర్యార్థం కళ్యాణమండపాలు, సత్రాలు నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం టీటీడీకి సహకరిస్తుందని తెలిపారు. ఏపీలో ఏర్పడే కొత్త ప్రభుత్వంపైనా కీలక కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉండాలని కాంక్షించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు చెప్పారు. స్వామి వారి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని రేవంత్ ఆకాంక్షించారు. ఏపీలో జూన్ 4 తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. ?శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ చేస్తున్న అభివృద్ధి పనుల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వాన్ని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ?తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక శ్రీవారి దర్శనం చేసుకునేందుకు ఇప్పుడు సమయం దొరికింది. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు మంచిగా కొనసాగాలని, అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని స్వామివారిని కోరాను. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో సత్సంబంధాలు కొనసాగిస్తాం. తెలంగాణ ప్రభుత్వం తరపున తిరుమల కొండపై సత్రం నిర్మాణం సహా కల్యాణ మండపం నిర్మించాలని నిర్ణయించాం. అ అభివృద్ధి పనుల్లో తెలంగాణ కూడా భాగస్వామ్యం తీసుకుంటుంది. ఎన్నికల ఫలితాలు ముగిసిన తర్వాత ఈ పనులు మొదలుపెడతామన్నారు.

# ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలకు బ్రేక్

విఫలమయ్యాయి. బుధవారం (మే 22) నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని గతంలోనే అసోసియేషన్ ప్రకటించింది. ఈ అసోసియేషన్ లో సభ్యత్వం కలిగిన ఆసుపత్రుల్లో రోగులకు చికిత్స అందించడాన్ని నిలిపివేయనున్నట్లు ఆశా యాక్టింగ్ ప్రెసిడెంట్ వై రమేష్, ప్రధాన కార్యదర్శి సి.అవినాష్ ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. అలాగే ఉద్యోగుల హెల్త్ ఇన్సూరెన్స్ కింద కొత్త కేసులను తీసుకోబోమని స్పష్టం చేశారు.

రిబె

నిన్న జరిగిన జూమ్ మీటింగ్‌లో ప్రభుత్వం బిల్లులు క్లియర్ చేస్తుందని సీఈవో లక్ష్మీశా చెప్పినప్పటికీ గతంలో కూడా ఇదే చెప్పారని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. బకాయిలు చెల్లించకుంటే రోగులకు చికిత్స అందించడాన్ని నిలిపివేస్తామని ఆశా తేల్చి చెప్పింది.ఏపీలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ సేవలు నిలిపేస్తున్నట్లుగా ట్రస్ట్ సీఈవోకి, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి లేఖను పంపారు. మే 22 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తున్నట్లుగా లేఖలో తెలిపారు. ఇప్పటికే ఆస్పత్రుల్లో ఉన్న వారికి మాత్రం వైద్య సేవలు కొనసాగిస్తామని అన్నారు. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కూడా ఆరోగ్య సేవలు నిలిపేస్తామని ప్రకటించారు. కరోనా సమయంలో అందించిన చికిత్స బిల్లులు, ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపులు సుమారు మూడేళ్ల నుంచి ప్రభుత్వం చెల్లించడంలేదని ఆశా వెల్లడించింది. ఆ మొత్తం బకాయిలు చెల్లించే వరకూ ఆరోగ్యశ్రీ సేవలు అందించేది లేదని వారు తేల్చి చెప్పారు.

# ఎట్టకేలకు పిన్నెల్లి అరెస్ట్.?

ఆదేశించింది. గత కొద్ది రోజులుగా అజ్ఞాతంలో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోసం పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరులో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితుల ఇళ్లలో తనిఖీ చేశారు. అయితే ఆయన హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అరెస్ట్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తం పది సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సమాచారం. విదేశాలకు పారిపోకుండా ఉండేందుకుగాను లుక్ అవుట్ నోటీసులు సైతం జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన కోసం విస్తృత గాలింపు చర్యలు చేపట్టిన నేపథ్యంలో హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఓ ఫామ్ హౌస్ లో ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ సీరియస్ గా ఉంది. బుధవారం సాయంత్రం లోగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏపీ పోలీసులు సీరియస్ యాక్షన్ లోకి దిగారు. ముందుగా ఆయన సన్నిహితులు, కారు డ్రైవర్ను ట్రాప్ చేశారు. వారిచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని ఓ ఫామ్ హౌస్ లో అరెస్టు చేసినట్లు సమాచారం. అక్కడ నుంచి ఏపీకి రోడ్డు మార్గం గుండా తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనపై ఇంతవరకు ఏపీ పోలీసులు ధ్రువీకరించలేదు. మొత్తానికి అయితే ఏపీలో ఎన్నికల అల్లర్ల వ్యవహారం సరికొత్త టర్న్ తీసుకుంటోంది. ఏపీవ్యాప్తంగా మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# భోజనప్రియులారా..జర భద్రం

ఉందని చాలా మంది అంటున్నారు. కల్తీ నూనెలు, మసాలా దినుసులు వాడడం వల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు సోకుతాయని నిపుణులు చెబుతున్నారు.

### భారీగా రెస్టారెంట్లు, హెూటల్స్

హైదరాబాద్ లో ప్రతేడాది ఫుడ్ బిజినెస్ పెద్ద మొత్తంలో జరుగుతుంది. జంట నగరాల్లో ఎక్కడ చూసిన హెూటళ్లు, రెస్టారెంట్లు భారీగా కనిపిస్తుంటాయి. వీకెండ్స్ వస్తే చాలు చాలామంది కుటుంబంతో కలిసి రెస్టారెంట్లకు వెళ్లాల్సిందే అన్నట్లు ప్రవర్తిస్తుంటారు. పెద్ద పెద్ద రెస్టారెంట్లు, హెూటళ్లు ఆహార ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తాయన్న భావన అందరిలో ఉంటుంది. కానీ చాలాచోట్ల అలాంటి పరిస్థితులు ఉండవన్న సత్యం వారికి తెలీదు. అధికారులు అలాంటి రెస్టారెంట్లపై ఆకస్మికంగా చేస్తున్న తనిఖీల్లో వారి డొల్లతనం బయటపడుతున్న ఘటనలు ఇటీవల వెలుగు చూస్తున్నాయి.

### టాస్క్‌ఫోర్స్ బృందాలు సోదాలు

రీసెంట్ గా హైదరాబాద్ లోని లక్డీకాపుల్ పరిధిలోని పలు హెూటళ్లలో ఫుడ్ సెఫ్టీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందాలు సోదాలు నిర్వహించాయి. ఇందులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. పాడైపోయిన ఆహార పదార్థాలు వాడడంతో పాటు ఫుడ్ సేఫ్టీ రూల్స్ కూడా సరిగా పాటించడం లేదు. ఈ జాబితాలో కొన్ని ప్రముఖ రెస్టారెంట్స్ పేర్లను కూడా ఫుడ్ సెఫ్టీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందాలు విడుదల చేశాయి. వాటిలో ప్రముఖంగా క్రీమ్ స్టోన్ , న్యాచురల్స్ ఐస్ క్రీమ్, కరాచీ బేకరీ, కేఎఫ్‌సీ, రోస్టరీ కాఫీ హౌస్, రాయలసీమ రుచులు, షా గౌస్, కామత్ హెూటల్, 36 డౌన్ టౌన్ బ్రూ పబ్ , మాకౌ కిచెన్ అండ్ బార్, ఎయిర్ లైవ్, టాకో బెల్, అహా దక్షిణ్, సిజ్లింగ్ జో , ఖాన్ సాబ్ , హెూటల్ సుఖ్ సాగర్ , జంబో కింగ్ బర్గర్స్, రత్నదీప్ స్టోర్, కృతుంగ, రెస్ట్ ఓ బార్ ఉన్నాయి. లక్డీకాపుల్ లోని 'రాయలసీమ రుచులు' హెూటల్ లో అధికారులు తనిఖీలు చేపట్టి పెద్ద ఎత్తున పాడైపోయిన ఆహారపదార్థాలను గుర్తించారు. ఇదే ప్రాంతంలో ఉన్న షా గౌస్ లో కూడా అధికారులు సోదాలు నిర్వహించారు. ఇక్కడ ఆహార పదార్థాల నిల్వ నిర్వహణ పద్ధతులు సరిగా లేవని తేల్చారు. పరిశుభ్రతతో పాటు నీటి సమస్యలను గుర్తించారు. కొన్ని ఆహారపదార్థాలను విశ్లేషించేందుకు ల్యాబ్ కు పంపినట్లు అధికారులు ప్రకటించారు. ఖైరతాబాద్ లోని కామత్ హెూటల్ లో దాదాపు రూ.25వేల విలువైన మ్యాను ఫ్యాక్చరింగ్ డేట్ లేని నూడిల్స్ తో పాటు టీ పొడి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు . హెూటళ్లు, రెస్టారెంట్లకు వెళ్లే ప్రజలు అక్కడ దొరికే ఆహారాల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని పలువురు అధికారులు సూచిస్తున్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

# స్వయం సహాయక సంఘాలకు స్కూళ్ల నిర్వహణా బాధ్యతలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేయాలని అందులో ఇందు కోసం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం వంటి పనులు చూసుకుంటాయి.

### స్కూళ్ల నర్వహణలో పూర్తి బాధ్యతలు అమ్మ ఆదర్శ కమిటీలకు

పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు పాఠశాలల యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటివి అందించడంతో పాటు అన్ని ప్రభుత్వ పారిశుద్ధ్య పనులను అమ్మ ఆదర్శ కమిటీలే తీసుకుంటాయి. బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం, చిన్న, పెద్ద మరమ్మతు పనులను చేపట్టడం, ఇప్పటికే ఉన్న, పనిచేయని టాయిలెట్ల పునరుద్ధరణ, నిర్వహణ, తరగతి గదుల విద్యుద్దీకరణ, స్కూలు ఆవరణలో పరిశుభ్రతగా ఉండేలా చూడడం, విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, స్కూలు భవనం మొత్తం నిర్వహణ, విద్యార్థులకు యూనిఫారాలు కుట్టించడం వంటి బాధ్యతలను కూడా ఈ కమిటీలకే అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించారు.

### ఆర్థికంగా కూడా మేలు చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి

అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలు ప్రతి స్కూలు స్థాయిలో మహిళ స్వయం సహాయక బృందాల నుంచి ఎంపిక చేస్తారు. గ్రామ సంస్థ లేదా ఏరియా స్థాయి సమాఖ్య ప్రెసిడెంట్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు స్కూలు హెడ్ మాస్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల వారికి ప్రభుత్వం కొంత మొత్తం చెల్లిస్తుంది.

### స్కూళ్లలో మౌలిక సదుపాయాల పెంపునకు ప్రత్యేక కసరత్తు

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండడంతో పాటు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించినట్టు అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. స్కూళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై రేవంత్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లోని సర్కారు బడుల్లో అమలు చేస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అవసరం అయితే కార్పొరేట్ సంస్థల నంచి సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాల మెరుగుపరిచేందుకు ఎన్నారైల సహకారం తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు.

# కాంగ్రెస్ సర్కారు మరో మోసం

మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని, ఇలా అయితే మొత్తం ధాన్యం కొనేందుకు మరో 2 నెలలు పడుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్రం 50 లక్షల టన్నుల వడ్లు కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

కాంగ్రెస్పార్టీ శాసనసభ ఎన్నికల ప్రచారంలో వరి పంటకు రూ.500 బోనస్‌ఇస్తామని చెప్పిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే ఇస్తాననడం బాధాకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

గతంలో బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు గాస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. సన్న బియ్యం, దొడ్డు బియ్యం అని రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆగామాగం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను, ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. వరి రకాలకు తేడా లేకుండా ప్రతి రైతుకు బోనస్ ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు.

# జూన్ 2న కేసీఆర్‌కు సర్కార్ సన్మానం

నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అవతరణ దినోత్సవాన్ని పరేడ్ గ్రౌండ్ లో పదివేలమందితో ఘనంటా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేయనుంది. జయ జయహే గీతాన్ని కూడా అదే రోజున ఆవిష్కరించనుంది. తెలంగాణ ఉద్యమకారుల్ని గౌరవించేందుకు రేవంత్ సర్కార్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ ఇచ్చింది సోనియానే అన్న భావన కల్పించేందుకు కాంగ్రెస్ సర్కార్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే ప్రయత్నాలు చేస్తోంది.

### సన్మానానికి కేసీఆర్ అంగీకరిస్తారా.?

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు. తొలి రెండు, మూడేళ్లు అత్యంత ఘనంగా నిర్వహించారు. తర్వాత సాధారణంగా నిర్వహించారు. ప్రతీ సారి తెలంగాణ అమరవీరుల్ని గౌరవించుకోవడం కామన్ గా వస్తోంది. తెలంగాణ ఇచ్చింది తామేనని చెబుతున్న కాంగ్రెస్ కు వేడుకలు నిర్వహించే అవకాశం తొలి సారి వచ్చింది. అందుకే భారీగా నిర్వహిస్తోంది. అయితే కేసీఆర్ ను బీఆర్ఎస్ నేతలు తెలంగాణ బాపుగా అభివర్ణిస్తారు. అలాంటిది ఆయన కూడా ఓ కారణం అన్నట్లుగా చూపి సన్మానం చేస్తానంటే అంగీకరించే పరిస్థితి ఉండదని.. అలా చేయడం కేసీఆర్ ను అవమానించడమే అన్న అభిప్రాయానికి వచ్చే అవకాశం ఉంది.

### అధికారికంగా కేసీఆర్‌కు ఆహ్వానం పంపనున్న ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం నుంచి కేసీఆర్ కు అధికారికంగా ఆహ్వానం పంపిన తర్వాత బీఆర్ఎస్ నేతల స్పందన ఏమిటో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ప్రభుత్వ పరంగా నన్మానం చేసినా అది కేసీఆర్ ను అవమానమేనని భావిస్తే ఆయన హాజరయ్యే అవకాశాలు ఉండవు. రేవంత్ మానసికంగా కేసీఆర్ ను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు చేసే అవకాశం ఉంది.

# కేంద్ర హెూంశాఖకు బాంబు బెదిరింపు

బాంబు బెదిరింపు రావడం సంచలనంగా మారింది. నార్త్ బ్లాక్ వద్ద బాంబు ఉందని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఈ-మెయిల్ రావడం తీవ్ర కలకలం రేపింది. ఈ బాంబు బెదిరింపు ఈ-మెయిల్‌తో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగి నార్త్ బ్లాక్ వద్దకు 2 ఫైర్ ఇంజిన్లను తరలించారు. అంతేకాకుండా బాంబు డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి నార్త్ బ్లాక్ ప్రాంతంలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు.మరోవైపు ఆ బెదిరింపు ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది అనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అసలు అందులో ఎంత వరకు నిజం ఉంది. ఇలా వరుసగా బెదిరింపు ఈ-మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు పంపిస్తున్నారు అని విచారణ చేస్తున్నార్ణు.

వీటిని ఎవరు పంపిస్తున్నారు ఎందుకు పంపిస్తున్నారో తెలుసుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. గత కొన్ని వారాలుగా దేశంలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం, గుజరాత్, జైపూర్, ఉత్తర్‌ప్రదేశ్, బెంగళూరు సహా వివిధ ప్రాంతాలకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం చూస్తూనే ఉన్నాం. బాంబు పేలుడు బెదిరింపులతో దేశంలో అలజడి సృష్టించాలని ఆగంతకులు చూస్తున్నట్లు భద్రతా బలగాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్, సున్నితమైన ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్లు బెదిరింపులు వస్తున్నాయి. అయితే ఇప్పటివరకు వచ్చిన బెదిరింపులు అన్నీ బూటకమే అని అధికారులు తేల్చారు.

# సైలెన్సర్ తీసేస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్ :** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేయకూడదు. ఒకవేళ మార్పు చేస్తే వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం సి. పి. ఓ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని రోడ్ రోలర్?తో ధ్వంసం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు పోలీసులు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా.. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన 261కు పైగా సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 73 కాగా కాజీపేట 88, వరంగల్?కు చెందినవి 100 వున్నాయి.అనంతరం ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని తెలిపారు. అలాగే శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని ఈ చర్యలకు పాల్పడినట్లు వివరించారు. అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టామన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైన సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ వాహనదారుడి లైసెన్స్?ను 3 నెలలపాటు రద్దు చేస్తామని చెప్పారు. ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని సూచించారు. ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర విషాదం

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. అప్పటి వరకు కళ్ళ ముందుకు ఆడుకుంటూ కనిపించిన చిన్నారి అనంతలోకాలకు వెళ్ళింది. కారు డోర్ లాక్ కావడంతో ఉపిరాడక తుదిశ్వాస విడిచింది. మణుగూరు మండలం సాంబాయిగూడెంలో ఈ విషాదం వెలుగు చూసింది. ఆడుకుంటూ వెళ్లి కారెక్కిన మూడేళ్ల చిన్నారి, కార్ డోర్స్ లాక్ అవడంతో మృతి చెందింది.కల్నిష అనే మూడేళ్ల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ఇంటి ముందు నిలిపి ఉంచిన కారులోకి ఎక్కింది. ఈ క్రమంలోనే డోర్స్ లాక్ అవడంతో చిన్నారి కారులోనే చిక్కుకుపోయింది. ఇంటి పక్కన ఆడుకుంటుందేమో అనుకున్న తల్లిదండ్రులు చిన్నారి ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో కంగారుపడ్డారు.

చుట్టూ పక్కల ప్రాంతాల్లో తల్లిదండ్రులు వెతికారు. అయితే ఫలితం లేకపోయింది. చివరికి ఇంటి ముందు నిలిపి ఉంచిన కారులో కనిపించింది కల్నిషా. వెంటనే కారు డోర్స్ ఓపెన్ చేసి చూడగా అప్పటికే తుదిశ్వాస విడిచింది చిన్నారి.అల్లారు ముద్దుగా పెంచుకున్న మూడేళ్ళ కూతురు విగతజీవిగా కనిపించడంతో ఆ తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాప ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు సాయి, లిఖితాలను ఓదార్చారు. ఈ ఘటనకు సంబంధించి ప్రమాదవశాత్తూ మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### విశాఖ టూ కంబోడియా...డేటా ఎంట్రీ అంటూ మోసం

**విశాఖపట్టణం :** డేటా ఎంట్రీ ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి చైనా కంపెనీలకు పంపిస్తున్నారు ఏజెంట్లు. అమాయక నిరుద్యోగులకు వలవేసి.. దేశం కానీ దేశం తీసుకెళ్లి చుక్కలు చూపిస్తున్నారు. టూరిస్ట్ వీసాపై బ్యాంకాక్ తీసుకెళ్లి అక్కడి నుంచి కంబోడియాకు అక్రమంగా తరలిస్తారు. అక్కడికెళ్లిన తర్వాత అసలు సినిమా చూపిస్తున్నారు. పాస్ పోర్టులు గుంజుకుని చీకటి గదుల్లో బంధించి చిత్రహింసలు పెడతారు. సైబర్ క్రైమ్స్ ఎలా చేయాలో..ఇండియాన్లను ఎలా ట్రాప్ చేయాలో ట్రైనింగ్ ఇస్తారు. ఈ మాయగాళ్ల వలలో చిక్కుకుని కంబోడియాకు వెళ్లిన బాధితులు నిర్వాహకులపై తిరుగుబాటు చేస్తున్నారు. అయితే.. ఆందోళనకు దిగిన భారతీయులను కంబోడియా పోలీసులు అరెస్ట్ చేశారు. కంబోడియా నుంచి తమకు విముక్తి కల్పించాలని విశాఖ పోలీసులకు వీడియోలు పంపించారు బాధితులు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖను సంప్రదించిన విశాఖ సీపీ..బాధితులను సురక్షితంగా రప్పించేందుకు చర్యలు చేపట్టారు. వైజాగ్ పోలీసుల చొరవతో బాధితులు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారు.ఏపీ నుంచి కంబోడియాకు నిరుద్యోగులను హ్యూమన్ ట్రాఫికింగ్ చేసి బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తోంది గ్యాంగ్. బాధితుల ఫిర్యాదుతో హ్యూమన్ ట్రాఫికింగ్ పై ఫోకస్ పెట్టిన విశాఖ పోలీసులు..కూపీ లాగుతున్నారు. ఏడు ప్రత్యేక బృందాలతో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఏపీ నుంచి దాదాపు 150మంది నిరుద్యోగులను కంబోడియాకు తీసుకెళ్లినట్టు అఖ చెప్పారు. ఒక్కొక్కరి దగ్గరి నుంచి దాదాపు లక్షన్నర వసూలు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఏజెంట్లను విశాఖ పోలీసులు అరెస్ట్ చేశారు.కంబోడియాకు తీసుకెళ్లిన తర్వాత..ఏవిధంగా ఇండియన్లను ఆన్ లైన్ స్కాంలోకి లాగాలనే దానిపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అంటే..మన ఇండియన్లను అక్కడికి తీసుకెళ్లి.. ఇక్కడున్న భారతీయులను ఎలా ట్రాప్ చేయాలో నేర్పిస్తున్నారీ కంబోడియా జాదూగాళ్లు. ఈ నేరాల్లో వారు సంపాదించిన డబ్బులో ఒక శాతం మాత్రమే వారికి ఇచ్చారు. మిగిలినది కంపెనీలు తమ ఖాతాల్లో డిపాజిట్ చేసుకునేవి. ఇలా ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు తమను సంప్రదించాలన్నారు సీపీ.



# దేవర చిత్రంలో అవకాశం ఓ అదృష్టం

## - పాత్ర గురించి వివరించిన జాన్వీ కపూర్

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామా ఫిల్మ్ 'దేవర' చిత్రంతో బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తన తాజా చిత్రం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో 'దేవర'లో పాత్ర గురించి మాట్లాడారు. 'ఇందులో 'తంగం' పాత్ర పోషిస్తున్నాను. అది ఎంతో వినోదాత్మకంగా ఉంటుంది. ఇప్పటి వరకు చేసిన షూటింగ్ చాలా సరదాగా జరిగింది. సెట్‌లోని వారంతా నాపై ఎంతో ప్రేమగా ఉంటారు. చిత్రయూనిట్ అంకితభావానికి ఆశ్చర్యపోయాను. ఇది విభిన్నమైన కథ. అందంగా, ప్రత్యేకంగా ఉంటుంది. 'దేవర'లో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇంత మంచి చిత్రంలో నటించే అవకాశమిచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు' అని చెప్పారు. తాజాగా ఈ సినిమాలో తొలి పాటను విడుదల చేయగా దానికి మంచి ప్రేక్షకాదరణ లభించింది. త్వరలోనే రెండో పాట విడుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. ఓ సందర్భంలో దర్శకుడు ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఎన్టీఆర్, ఆయన అభిమానులకు 'దేవర' ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పడంతో దీనిపై అంచనాలు రెట్టింపయ్యాయి. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తోన్న ఈ చిత్రంలో శ్రీకాంత్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్ర మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.

# తమిళ కమిడియన్ సూరి మూవీ ట్రైలర్ విడుదల

గతేడాది వచ్చిన విడుతలై పార్ట్-1 సినిమాతో హీరోగా మంచి గుర్తింపు సంపాదించాడు తమిళ స్టార్ కమెడియన్ సూరి . కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సూరి నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు కూడా వచ్చాయి. కాగా ఈ మూవీ తర్వాత సూరి వరుస మూవీలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే విడుతలై పార్ట్-2 లో నటిస్తున్న సూరి తాజాగా మరో కొత్త సినిమాను విడుదలకు రెడీ చేశాడు. సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గరుడన్. ఈ సినిమాకు కాకీ స్టటై , కోడి,పట్టాస్ చిత్రాల ఫేమ్ దురై సెంథిల్‌కుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. తమిళ నటుడు శశికుమార్, మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రేవతి శర్మ, శివత నాయర్ , బ్రిగుడ సాగ కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు.ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. సూరి కూడా ఇప్పటివరకు ఎన్నడూ చూడని మాస్ అవతర్ లో కనిపిస్తున్నాడు.ఇక ఈ చిత్రాన్ని లార్క్ స్టూడియోస్ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీసంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సముద్రఖని, మొ÷-టటై రాజేంద్రన్, మైమ్ గోపి తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఆర్థర్ ఎ విల్సన్ సినిమాటోగ్రఫీ చేయనుండగా.. ప్రదీప్ ఇ రాఘవ్ ఎడిటింగ్ నిర్వహించనున్నారు. కాగా ఈ చిత్రానికి వెట్రి మారన్ కథను అందిస్తుండగా.. యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు.




# చీరకట్టులో జాన్వీ అదుర్స్



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్టన్నింగ్ లుక్‌లో దర్శనమిచ్చారు. కంచి పట్టు చీర కట్టిన ఆ ముద్దుగుమ్మ.. తన అందాలతో ఆకర్షిస్తోంది. బ్లూ కలర్ శారీ కట్టుకున్న జాన్వీ.. ఆ పట్టు చీరపై క్రికెట్ డిజైన్ వేసుకున్నది. మిస్టర్ అండ్ మిస్సెస్ మహీ ఫిల్మ్ కోసం వారణాసిలో ప్రమోషన్ చేస్తున్న ధడక్ గర్ల్.. చాలా వెరైటీ శారీలో తళుక్కుమన్నది. గంగా నది తీరంలో పడవపై వెళ్తూ ఆమె తన చీరలో దాగిన డిజైన్ వర్క్‌ను ప్రజెంట్ చేసింది. బ్లూ కలర్ చీరపై చేయితో నేసిన డిజైన్ వర్క్ ఆకట్టుకంటోంది. 1983 వరల్డ్ కప్ గెలిచిన సందర్భానికి చెందిన క్షణాలను ఆ చీరపై అత్యంత కళాత్మకంగా డిజైన్ చేశారు. మిరుమిట్లు గోలిపే స్టేడియంలో ఓ బ్యాటర్ భారీ సిక్స్ కొట్టినట్లు ఆ చీర డిజైన్‌లో చూపించారు. క్రికెటర్లు పవర్‌ఫుల్ షాట్లు ఆడుతున్నట్లు కూడా డిజైన్‌లో క్రియేట్ చేశారు. షార్ట్ స్లీవ్ బ్లౌజ్ వేసుకున్న జాన్వీ.. బ్యాక్‌లెస్ టై నాట్‌తో సంప్రదాయబద్ధంగా కనిపించింది. క్రికెట్ స్టోరీ నేపథ్యం ఉన్న చిత్రంలో నటిస్తున జాన్వీ.. ఆ కాన్సెప్ట్‌తో డిజైన్ చేసిన చీరలో తన ఫ్యాషన్ ట్యాలెంట్‌ను ప్రదర్శించింది.



# అనుష్కతో సినిమా తీస్తా: నిర్మాత బషీద్

అనుష్క ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత ఎస్ కే బషీద్ తెలిపారు. 2007లో అల్లరి నరేష్, వేణు హీరోలుగా 'అల్లరే అల్లరి' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతగా తన ప్రస్థానం మొదలుపెట్టిన ఎస్ కే బషీద్.. ఆ తర్వాత పలు చిత్రాలను నిర్మించారు. తన కొత్త సినిమా విశేషాలను తాజాగా హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన చెప్పు కొచ్చారు. అల్లరే అల్లరి సినిమాతో నిర్మాతగా చిత్ర పరిశ్రమకు వచ్చాను. వ్యాపారవేత్తగా, నిర్మాతగా కొనసాగుతున్నాను. దర్శకుడు సురేష్ కృష్ణ దర్శకత్వంలో విజయేంద్రప్రసాద్ కథతో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాను. ఇంకా వారితో నేరుగా సంప్రదింపులు జరపలేదు. డిస్కషన్స్ చేయబోతున్నాం. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తారు. ఒక పాట కంపోజిషన్ జరుగుతోంది. ఆ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేస్తానన్నారు.

# రొటీన్‌కు భిన్నంగా శ్రీవిష్ణు ..స్వాగ్



రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ విజయాలను అందుకుంటున్నాడు టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు. ఈ హీరో ప్రస్తుతం స్వాగ్ అనే సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా అంటూ ఇప్పటికే గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మరో అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఎగ్జైటింగ్ అప్‌డేట్‌లు త్వరలోనే ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తుండగా.. ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ కథానాయికగా నటిస్తుంది. జూలై మొదటి వారంలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# ఓటిటిలోకి అజయ్ దేవగణ్ ..మైదాన్



బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం మైదాన్ . ఇండియన్ లెజెండరీ ఫుట్‌బాల్ కోచ్ అబ్దుల్ రహీమ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాకు అమిత్ రవీంద్రనాథ్ శర్మ దర్శకత్వం వహించాడు.. జీ స్టూడియోస్ సంస్థ, బోనికపూర్ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమా అనుకోని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తూ.. ఎట్టకేలకు ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఇప్పుడు తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం రెంటల్ విధానంలో అందుబాటులోకి వచ్చింది. రూ.349కి ఈ సినిమాను ప్రైమ్ అందుబాటులో ఉంచింది. 1950-62 మధ్యకాలంలో ఫుట్‌బాల్ ఆటకు ఇండియాలో విపరీతమైన క్రేజ్ ఉండేది. అయితే ఫుట్‌బాల్ ఆటకు ఇంత ఆదరణ రావడానికి కారణం ఫుట్‌బాల్ కోచ్ అబ్దుల్ రహీమ. అతను కోచ్‌గా ఉన్నప్పుడే 1951, 1962లో భారత ఫుట్ బాల్ టీమ్ ఆసియా గేమ్స్ లో విజయం సాధించింది. ఇక అబ్దుల్ రహీమ్ కోచ్‌గా ఉన్నప్పుడు జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాగా.. అబ్దుల్ రహీమ్ పాత్రలో అజయ్ దేవగణ్ నటించగా.. అతడి భార్య పాత్రలో ప్రియమణి నటించింది. ఇక ఈ సినిమాలో గజ్రాజ్ రావ్. రుద్రానిల్ ఘోష్ కీలక పాత్రలు పోషించారు.

## సీజనల్ వ్యాధుల సమయం..

# మొద్దు నిద్రలో ప్రభుత్వ యంత్రాంగం

- ముసురుకుంటున్న సీజనల్ వ్యాధులు
- వ్యాప్తి చెందుతున్న డెంగీ, మలేరియా,జ్వరాలు
- పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతే మేలంటున్న వైద్యులు
- ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం
- చిన్న వర్షాలకే తటాకాలను తలపిస్తున్న నగర రోడ్లు
- చెత్త సేకరణలో జీఎచ్ఎంసీ అలసత్వం.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మరికొన్ని రోజుల్లో వర్షాకాలం రాబోతున్న తరుణంలో సీజనల్ వ్యాధులు పంజా విప్పనున్న సమయం దగ్గర పడుచున్నను ప్రభుత్వ యంత్రాగం మొద్దునిద్ర వీడడం లేదు. ఇప్పటికే ద్రోణి ప్రభావంతో రాష్ట్రమంతట భారీవర్షాలు కురుస్తున్నను సీజనల్ వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు చేపట్టడంలో అధికారులకు సోయిలేదు. ఇటీవల కురుస్తున్న వర్షాలకే నగర రోడ్లన్ని చెరువులుగా మారడంతో ఈ కలిషిత నీటివల్ల దోమల వ్యాప్తి పెరిగి ప్రజల ప్రాణాలకు భద్రత లేని పరిస్థితులు దాపురించాయి. రుతువులతో పాటు వాతావరణంలో ఏర్పడే మార్పుల వల్ల వచ్చేవే సీజనల్ వ్యాధులు. ముఖ్యంగా వానకాలంలో దోమల వృద్ధి అపారంగా పెరగడంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రభలే ఆస్కారం ఉంది. వానకాలం, చలికాలంలో గాలిలో తేమ అధికంగా ఉండటం వల్ల వైరస్‌ల వ్యాప్తి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఫలితంగా స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లుయెంజా వంటి ఫ్లూ వ్యాధులు వస్తుంటాయి. సీజనల్ వ్యాధులు ఎంత సాధారణమో, చికిత్స తీసుకోకపోతే అంతే ప్రమాదకరం కూడా. వర్షాకాలలో వర్షాలు కురుస్తుండడంతో నీరు నిలుస్తున్నది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండే చోట దోమలు, సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది వ్యాధులకు కారకాలుగా మారుతాయి. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వ్యాధుల భారిన పడే ముప్పు పొంచి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు వచ్చే కాలమిది. అపరిశుభ్ర వాతావరణంతో, దోమల వల్ల వ్యాపించే విష జ్వరాలు, నీటి కాలుష్యం వల్ల సంభవించే డయేరియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

### డయేరియా

కలుషిత నీరు, నిల్వ ఆహారం ద్వారా అతిసార వస్తుంది. రోగికి ఒక రోజులో 10 నుంచి 15 సార్లు నీళ్ల విరేచనాలు అవుతాయి. వాంతులు కూడా ఎక్కువగా అవుతాయి. రోజులో నాలుగు నుంచి ఐదు సార్లు విరేచనాలు అయితే డయేరియాగా గుర్తించాలి. నీరు, ఆహారం ద్వారా వచ్చే వ్యాధి కావడంతో కుటుంబ సభ్యులతో పాటు ఆ ప్రాంతంలోని ప్రజలు ఒకేసారి అనారోగ్యానికి గురవుతారు. ఈ వ్యాధి ప్రభావం చిన్నారులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిపై ఎక్కువగా ఉంటుంది

### డెంగీ

వైరల్ జ్వరం మాదిరిగా అకస్మాతుగా జ్వరం వస్తుంది. తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో ఎముకల విరిగేటంత నొప్పి కలిగిస్తుంది. ఒక్కోసారి శరీర అంతర్భాగాల్లో రక్తస్రావం కలగడం వల్ల కాళ్లు, చేతులు, ముఖం, వీపు ఉదర భాగాల చర్మంపై ఎర్రగా కందినట్టు చిన్న చిన్న మొటిమల కనిపిస్తాయి. ఒక్కో సారి ప్లేట్‌లెట్స్ తగ్గిపోయి రోగి పరిస్థితి విషమంగా మారుతుంది. ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటుతో డెంగీ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. దోమ పగటి పూట కుడుతుంది. దోమ కుట్టినప్పుడు ఒళ్లంతా దద్దర్లు కనిపిస్తాయి. ఇళ్లలోని కుండీలు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు, ఎయిర్ కూలర్లు, ఇండ్ల పరిసరాల్లో నిర్లక్ష్యంగా పడేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ కప్పులు, పగిలిన సీసాలు, టైర్లు వంటి వాటిలో చేరిన వర్షపు నీటిలో గుడ్లు పెట్టి ఈడిస్ దోమలు వృద్ధిచెందుతాయి. సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇంటి పరిసర ప్రాంతాల్లో వృథా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. పెంటకుప్పలు, చెత్తా చెదారం ఇంటికి దూరంగా వేయాలి. ఇంటిలోని అన్ని గదుల్లో దోమల మందుతో పిచికారీ చేయాలి. దోమ తెరలు వాడడం ఎంతో ప్రధానం. వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలి. నీళ్ల ట్యాంకులపై సరైన మూతలను అమర్చాలి. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. పూల కుండీల్లో నీటిని తరచూ మారుస్తు ఉండాలి. కుళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. జ్వరం వచ్చిన వెంటనే బాధితులను వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రులకు తీసుకెళ్లాలి.

### జలుబు

వర్షంలో తడిస్తే ముందుగా వచ్చేది జలుబు. దీంతో జ్వరం, దగ్గు కూడా వస్తుంది. జలుబు అంటువ్యాధి కూడా శరీరంలో తగినంత వ్యాధి నిరోధక శక్తి లేకపోవడంతో కొంత మంది వర్షంలో తడిసిన, తడవకున్నా సరే జలుబు వస్తూనే ఉంటుంది. అది తగ్గడానికి కూడా చాలా సమయం పడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లల్లో వస్తే మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. సమీపంలోని ఆరోగ్య కేంద్రాలు, దవాఖానలకు వెళ్లి వైద్యాధికారులను సంప్రదించి, చికిత్స పొందాలి.

### మలేరియా

వర్షా కాలంలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల్లో మలేరియా ఒకటి. ఈ జ్వరానికి కారణం ప్లాస్మోడియం అనే సూక్ష్మజీవి. రోగి శరీరంలో ఈ సూక్ష్మజీవులుంటాయి. ఎనాఫిలిస్ జాతికి చెందిన ఆడ దోమ రోగిని కుట్టి రక్తంతో పాటు సూక్ష్మ జీవులను కూడా పీల్చుకుంటుంది. ఆ దోమ ఆరోగ్యవంతులను మళ్లీ కుట్టినప్పుడు వారికి సంక్రమిస్తుంది. వారికి 10 నుంచి 15 రోజుల తర్వాత జ్వరం వస్తుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే దీని ప్రభావం లివర్, కిడ్నీ, రక్తనాళాలు, మెదడుపై పడుతుంది. దోమకుట్టిన10 నుంచి14 రోజుల్లో మలేరియా లక్షణాలు బయటపడుతాయి. రోజు విడిచి రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒంటి నొప్పులు, చలి ఎక్కువగా ఉంటుంది. చెమటలు పట్టడం, కొన్ని సార్లు వాంతులు అవుతాయి. మలేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. మలేరియా కారక దోమలు కుట్టకుండా దోమ తెరలు వినియోగించాలి. ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నీరు నిల్వ ఉంటే అందులో కిరోసిన్, పురుగుల మందును కలపాలి.

### చికున్ గున్యా

చికున్ గున్యా జ్వరం దోమ కాటు వల్ల వస్తుంది. తీవ్రమైన జ్వరం, కీళ్ల నొప్పులు చికున్ గున్యా లక్షణాలు, చికెన్‌గున్యా సోకితే మొదటి రెండు, మూడు రోజులు జ్వరం ఎక్కువగా ఉంటుంది. చికెన్ గున్యా నివారణ కోసం ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవాలి.

కూలర్లు, టైర్లు మొదలైన వాటిలో ఎక్కువ కాలం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

శరీరం మొత్తం కప్పేలా ఉన్న దుస్తులు ధరించాలి.

వైద్యులను సంప్రదించి మందులు వాడాలి

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తిం చెందే అవకాశం ఉన్నది. ఇంటి ఎదుట వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వ్యాధులు ముప్పు తెస్తాయి. మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు సోకే కాలమిది. అపరిశుభ్ర వాతావరణంతో, దోమల వల్ల వ్యాపించే విష జ్వరాలు, నీటి కాలుష్యం వల్ల సంభవించే డయేరియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చేతులు తరచూ సబ్బుతో శుభ్రం చేసుకోవాలి కాచి చల్లార్చి మంచినీటిని మాత్రమే తాగాలి.

### మెదడు వాపు

జపనీస్ బీవైరస్ అనే సూక్ష్మ జీవి దోమల ద్వారా ఈ వ్యాధి సోకుతుంది. పందులు, పశువులు, పక్షుల్లో ఈ వైరస్ వృద్ధి చెందుతుంది. వీటిని కుట్టిన దోమలు మనిషికి కుడితే ఈవ్యాధి సోకుతుంది. ఈ వ్యాధి ఏడాది నుంచి 14 ఏండ్ల వయస్సు గల పిల్లల్లో ఎక్కువ వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి సోకడం వల్ల మూడో వంతు మంది ప్రాణాలు కోల్పోతారు. పక్షవాతం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, బుద్ధి మాంధ్యం, వినికిడి లోపాలు, దృష్టిలోపాలు వంటి అంగవైకల్యాలతో జీవితాంతం బాధపడుతుంటారు. వెంటనే వైద్యాధికారులను సంప్రదించి చికిత్స చేయించుకోవడం మంచిది. వర్షాకాలంలో కలిషిత నీరు నిల్వకుండా వెంటనే డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి రోడ్లపై భారీగా నిలుస్తు ప్రజలకు తీవ్ర అసోకర్యంగా మారే కలిషిత నీరు సరిగా వెళ్లిపోయేలా చర్యలు చేపట్టి దోమల వ్యాప్తిపై ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి సీజనల్ వ్యాధుల నుండి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుచున్నారు.

## ఎన్నికల అధికారులకు లీగల్ నోటీసులు

# పంపిన మేడిగ సుస్మిత

- కావాలని తన అడ్రస్ తప్పుగా రాసారని ఆగ్రహం
- ఇతర అభ్యర్థుల గెలుపు కోసమే ఆర్ఓ ప్రయత్నించరా.?
- ఆర్వో భాధ్యతరాహిత్యం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి
- సంబంధిత అధికారులు సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు (ప్రశ్న న్యూస్)** శ్రీశైల నియోజకవర్గం లో అభ్యర్థుల అడ్రస్ తారుమారుపై కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, జిల్లా కలెక్టర్కు, డిప్యూటీ కలెక్టర్కు లీగల్ నోటీసులు పంపినట్లు జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థి మేడిగ సుస్మిత తెలిపారు. 13 న జరిగిన ఎన్నికలలో తన అడ్రస్సును మహానంది అడ్రస్ గా ప్రింట్ చేశారని కానీ తాను నివసించేది శ్రీశైలంలో అయితే అడ్రస్ మహానంది పెట్టడం ఆర్వో బాధ్యతారాహిత్యం అన్నారు. దీనివలన తనకు తీవ్రస్థాయిలో అన్యాయం జరిగిందని ఈ విషయాన్ని ఫిర్యాదు ద్వారా ఆర్ఓ దృష్టికి తీసుకు వెళితే పట్టించుకోకుండా నాకు తదుపరి సమాచారం ఇవ్వకుండా వేరే ఇండిపెండెంట్ అభ్యర్థి ఇచ్చారని మిగతా ఎ అభ్యర్థి అభ్యంతరం వ్యక్తం చేయలేదని ఆర్వో సుధారాణి పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలంటేే ఆషామాషీ కాదని కొంతమంది అభ్యర్థుల గెలుపు కోసం ఆర్వో తన అడ్రస్ తప్పుగా ముద్రించడం జరిగిందని ఆరోపించారు. ఒకే అడ్రస్ ను ఇద్దరు అభ్యర్థులకు ముద్రించిన దానిని సిబ్బంది ఆర్ ఓ గుర్తించకపోవడం చూస్తుంటే అసలు డ్యూటీ చేశారా లేక గాలికి వదిలేసారా ఇంత పెద్ద తప్పిదాన్ని ఆర్వో ఎందుకు గుర్తించలేదని ఆమె ప్రశ్నించారు. ఈ విషయమై లీగల్ నోటీసులకు వెంటనే అధికారులు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం కన్నా

# మెరుగ్గా కొనుగోళ్లు

- ఆనాడు వరికుప్పలపైనే రైతులు ప్రాణాలు వదిలారు
- ఇప్పడు ధైర్యంగా పంటలు అమ్ముకుంటున్నారు
- సన్న ధాన్యం ప్రోత్సాహం కోసమే 500 బోనస్
- ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోళ్లు లేకుండా రైతులకు మద్దతు
- బిఆర్ఎస్ అబద్దాలు ప్రచారం మానాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, ధాన్యం సేకరణ వేయి పాళ్లునయమని, ఇది తెలంగాణ రైతుల అభిప్రాయం అనివ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసామని, చురుకుగా కొనుగోళ్లు సాగుతున్నాయని అన్నారు. తెలంగాణలో సన్న వడ్ల సాగును పెంచేందుకు 500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించేవారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్నబియాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్ల పెంపు గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసామని, ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్ ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష చేయిస్తున్నా మన్నారు. తరుగు, తాలు పేరుతో కోతలు లేవు.. గతంలో ప్రతి క్వింటాకు 7 నుంచి 10 కేజీల వరకు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ.. ఈ దఫా మిల్లర్ల దోపిడీ పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో కోతలకు మిల్లర్ల స్వస్తి చెప్పారని అన్నారు. దీంతో ప్రతి కింటా పై రైతుకు 150 నుంచి 200 రూపాయల వరకు అదనపు లబ్ది చేకూర్చామన్నారు. రైతులు పంట అమ్ముకున్న ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతోందని, గతంలో 45 రోజులు పెట్టేదన్నారు. రైతు ఎంతో వడ్డీ నష్ట పోయేవాడు. కానీ ఇప్పుడు కేవలం 5 రోజుల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది దీంతో రైతుకు వడ్డీ వ్యాపారుల వేధింపులు లేవు. వడ్డీలు కట్టాల్సిన అవసరం లేదు. ఆత్మగౌరవంతో ఇప్పుడు రైతు బతుకుతున్నాడని, కేసీఆర్ ప్రభుత్వంలో ఫసల్ బీమా యోజన లేదు. ఉంటే కనీసం పంట నష్టపరిహారం వచ్చేదన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్, రైతు ప్రభుత్వం కాబట్టి పంట నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ అందిస్తోందన్నారు. అంతే గాక, ఇక ముందు ఏ ఒక్క రైతు కూడా ఇలా నష్టపోకుండా, ప్రభుత్వమే రైతుల ప్రీమియం చెల్లించి పంట భీమా పథకాన్ని 3,000 కోట్ల రూపాయలు వెచ్చించి వానాకాలం నుండి అమలు చేస్తున్నామన్నారు. అలాగే తడిచిన ధాన్యాన్ని సైతం ఈ ప్రభుత్వం సేకరిస్తుంది. గతంలో కల్లాల్లో వరికుప్పలమీద రైతులు గుండె పగిలి చనిపోయారు. కానీ మాది రైతు ప్రభుత్వం అని తెలిసి రైతులు గుండె ధైర్యంతో బతుకుతున్నారు. అందుకే మనం దొడ్డు వడ్లు అమ్ముకొనుడెంది, సన్న వడ్లు కొనుక్కునుడేంది.. మనమే మనకు అవసరమైనంత సన్న వడ్లను ఉత్పత్తి చేసుకునేందుకు ఈ బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టాము. నాట్లేసుకునే సమయం దగ్గర పడుతుంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన ఈ స్కీమును ప్రవేశపెట్టాం. భవిష్యత్తులో దొడ్డు వడ్లకు కూడా ఈ స్కీములు వర్తింప చేస్తాము. దొడ్డు వడ్లకు 500 రూపాయలు ఇప్పుడు ఇవ్వలేకపోయినా?మూడు నుంచి ఐదు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తూ, మిల్లర్ల ధాన్యం కోతను అరికడుతూ.. ప్రత్యక్షంగా అంతమేరా రైతుకు ఈ ప్రభుత్వం లబ్ది చేకూరుస్తోంది. అది తెలుసు కనుకనే తెలంగాణ రైతులు నిశ్చింతగా ఉన్నారు. రైతులను కాల్చుకుతిన్న టిఆర్ఎస్ అగ్ర నాయకులు ఇప్పుడు రైతుల పేర నాటకాలు ఆడుతున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని 2020లో కెసిఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మూడేళ్లు అధికారంలో ఉన్న నయా పైసా బోనస్ ఇయ్యలేదు అందుకే కేసిఆర్ ను ఓడగొట్టి రైతులు ఇంట్లో కూర్చోబెట్టారు. అన్నదాతలార ఆలోచించండి..ఇది ప్రజా ప్రభుత్వం. ఎక్కడ దుబార చేయకుండా.. కెసిఆర్ అస్తవ్యస్థం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. త్వరలో అన్ని హామీలను నిలబెట్టుకుంటాం. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీల అమలు పక్రియను ప్రారంభిస్తామని చెప్పాము. ప్రారంభించి చూపించాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలను పూర్తి చేసి తీరుతాం. లేకుంటే ఓట్లే అడగం, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రకటనలు ఆపుకోవాలని తుమ్మల నాగేశ్వర రావు హితవు పలికారు.

## కార్పొరేటర్ ఇంటిముందే

# 5 అంతస్తుల అక్రమ నిర్మాణం

- జిహెచ్ఎంసి ఆదాయానికి గండి పడుతున్న కార్పొరేటర్ మౌనమేల.?
- అవినీతి అక్రమాలపై కార్పొరేటర్లు చర్యలు తీసుకోరా.? వాళ్లకు బాధ్యత లేదా.?
- కార్పొరేటర్ల అండతోనే గ్రేటర్ లో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతోంది. అధికారులకు అక్రమ నిర్మాణాలు సవాల్ గా మారాయి. అనుమతులు ఎన్ని నిర్మాణాలకైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేరా.? అంటే అక్రమ నిర్మాణాలపై వాళ్లకు కావాల్సింది వాళ్లకు వస్తుందనే కదా అర్థం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో రామంతాపూర్ డివిజన్ నందు అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమివ్వడం పరిపాటిగా మారింది. ఇదంతా ఎందుకు సాక్షాత్ కార్పొరేటర్ శ్రీ వాణి ఇంటిముందే ఐదంతస్తుల అక్రమ నిర్మాణం అది కూడా ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా జరుగుతుంటే అడ్డుకోవడం కార్పొరేటర్ బాధ్యత కాదా.? కార్పొరేటర్ అంటే కేవలం రిబ్బన్ కటింగ్లు, శంకుస్థాపనలకు కొబ్బరికాయ కొట్టడాలు అంతేనా అవినీతి ఆక్రమాలపై చర్యలు తీసుకునే బాధ్యత కార్పొరేటర్లకు ఉండదా.? మరి అధికారంలో ఉన్నప్పుడు తన ఇంటి ముందే జరుగుతున్న అక్రమ నిర్మాణం పై కార్పొరేటర్ మౌనం వహించడం దేనికి అర్థం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### జిహెచ్ఎంసి ఆదాయానికి గండి

రామంతపూర్ డివిజన్ పరిధిలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలపై కార్పొరేటర్ పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిహెచ్ఎంసి కి ఆదాయం పెంచవలసిన బాధ్యత రామంతపూర్ కార్పొరేటర్ వాణిశ్రీ కి లేకపోవడం పై ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదంతా ఎందుకు తన ఇంటి ముందే ఇంత భారీ అక్రమ నిర్మాణం ఎలాంటి సెట్ బాక్సులు లేకుండా నిర్మిస్తుంటే కనీసం అధికారులకు ఒక్క ఫిర్యాదు అయినా చేశారా.? అంటే కార్పొరేటర్ కు తన విధుల పట్ల బాధ్యత లేదని స్థానికులు మండిపడుతున్నారు. గత ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడ్డదని బిజెపి రాష్ట్ర నాయకులు ఆగ మేఘాల మీద ఆందోళనలు చేశారు. కానీ బిజెపి కార్పొరేటర్ ఇంటిముందే అక్రమ నిర్మాణం జరుగుతుంటే కార్పొరేటర్ ప్రోత్సహిస్తుందా మరి మౌనంగా ఎందుకుఉన్నారని స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఇదంతా ఎందుకు డివిజన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు కూడా నోటీసులు ఇవ్వడానికి జంకుతున్నారు ఇక కూల్చివేతల మాట తర్వాత కనీసం నోటీసులు ఇవ్వడానికి కూడా రాజకీయ నాయకుల అండదండలు అక్రమ నిర్మాణాలకు పుష్కలంగా ఉండడంతో అక్రమ నిర్మాణాలను అధికారులు చూసి తలలు పట్టుకుంటున్నారు.

ప్రతి ఒక్క అక్రమ నిర్మాణానికి ఓ రాజకీయ నాయకుడు లేదా ఓ కార్పొరేటర్ లేదా ఓ అధికారి అండగా ఉండడం సర్వసాధారణంగా మారింది. అవినీతిని అక్రమాలను వీళ్లే ప్రోత్సహించడంతో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా అడ్డుకట్ట పడుతోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికైన రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీ వాణి తన డివిజన్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేస్తారా.? ఇదంతా మాకు సర్వసాధారణమే ఎదుటి వాళ్ళని విమర్శించడమే తప్ప మేము నిబంధనను పాటించమంటూ గాలికి వదిలేస్తారు వేచి చూద్దాం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588